# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

సోమవారం 29, జులై 2024 | 16 పేజీలు






## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

9వ పేజీలో...




## బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కోసం

### ఖమ్మం నడిబొడ్డున రూ.38 కోట్ల భూమి

# హాంఫట్

గజం కేవలం రూ.వందకు కొనుగోలు

జిల్లా కేంద్రమైన ఖమ్మం నడిబొడ్డులో గజం రూ.లక్షకు పైగా విలువ చేసే భూమిని రూ.100కే ఇస్తున్నారు. ఇదేదో పేదవాళ్ల కోసం ఇంత చౌకగా ఇస్తున్నారనుకుంటే పొరపాటే... సాక్షాత్తు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి రూ.38.11కోట్ల విలువ చేసే అత్యంత విలువైన భూమిని కేవలం 3లక్షల81వేయి వందకే అప్పనంగా మింగేశారు. ఖమ్మం ఎన్ఎస్టీ రోడ్డు సర్వేనెంబర్ 98లో గల 3811చదరపు గజాల స్థలంపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల కన్ను పడింది. వెంటనే ఆఘమేఘాల మీద అధికారాన్ని అడ్డం పెట్టుకుని సిసిఎల్ఏ నుంచి భూ కేటాయింపులు జరక్కుండానే ఏప్రిల్ 27,2016న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకం వేశారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

2018 జనవరి 22న కార్యాలయాన్ని పూర్తి చేసి ఆనాటి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యాలయ నిర్మాణ స్థలం కోసం ఆనాడు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉన్న ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి జనవరి 22, 2018వ తేదిన దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. కార్యాలయాన్ని జనవరి 1, 2018న ప్రారంభించి అదే నెల 22న స్థలం కోసం సీసీఎల్ఎకు దరఖాస్తు చేసుకోవడం విచిత్రంగా ఉంది. సహజంగా శంఖుస్థాపన కంటే ముందే, అంటే 2016లో దరఖాస్తు చేసుకుని అటు తర్వాత బిల్డింగ్‌ను ప్రారంభించుకోవాలి. అధికారంలో ఎప్పటికి మనమే

16వ పేజీలో...



## పచ్చని అడవిలో కదిలిన
# ఎర్రదండు

- దండకారణ్యంలో ఏం జరుగుతోంది ?
- నిన్నటి నుంచి ప్రారంభమైన వారోత్సవాలు
- సంస్కరణ సభల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- వారపు సంతపై నిఘా
- విస్తృత వాహన తనిఖీలు
- అనుమానితులపై ఆరా

2వ పేజీలో...



## ముగిసిన జెడ్పీటీసీల పదవీ కాలం

2వ పేజీలో...




# పచ్చని అడవిలో కదిలిన ఎర్రదండు



చర్ల, ప్రభాతవార్త :

మావోయిస్టు ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులు కామ్రేడ్ చారుమజుందార్ కన్షాయ్ ఛటర్జీ ఉద్యమ స్ఫూర్తిని 50 యేళ్ళుగా ముందుకు నడిపిస్తూ వారిని స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు వారం రోజుల పాటు దండకారణ్యంలో నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో కేంద్ర కమిటీ నుంచి ఏరియా కమిటీ వరకు అన్ని విబాగాలకు చెందిన మావోయిస్టులు, మిలీషియా సభ్యులు ఉద్యమ సానుభూతి పరులు దండకారణ్యంలో నివసించే ఆదివాసీలు పెద్ద ఎత్తున సంస్కరణ సభలో పాల్గొంటారు.

మావోయిస్టు ఉద్యమ ప్రస్థానం నుంచి మునుపెన్నడూ లేని విధంగా ఏడాది కాలంలో అనేకమంది సహచరులను కోల్పోయింది. వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లలో సుమారు 200ల మంది వరకు మావోయిస్టులు చనిపోగా 700ల మంది వరకు లొంగిపోయినట్లు పోలీసుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర బస్తర్ ఏరియాలలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంత జిల్లాలైన బీజాపూర్ సుక్మా, దంతెవాడ, నారాయణపూర్, కాంకేర్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా మావోయిస్టుల ప్రభావం ఎక్కువ ఉంటుంది. అయితే బస్తర్ ఏరియాలలో సామాంతర పాలన నడుపుతున్న మావోయిస్టులకు ఇప్పుడు పెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నిన్నటి వరకు గూగుల్ మ్యాప్‌కే అందని అబూజ్‌మడ్ ప్రాంతాన్ని సేఫ్‌జోన్‌గా ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న మావోలకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. మావోయిస్టు కంచుకోటలోకి భద్రతా బలగాలను రంగ ప్రవేశం చేసి వారిపై నిరంతరం కూంబింగ్ చేపట్టి ఏరివేతకు పూనుకుంది. డ్రోన్‌లు, రాడార్ సాటిలైట్ సిస్టంను ఉపయోగించి మావోల జాడ కనిపెట్టి దాడులకు పాల్పడుతుంది. భద్రతా బలగాల దాడుల నుంచి రక్షణ పొందేందుకు అడవిలో బంకర్లు నిర్మించి అందులో ఆయుధ సామాగ్రి రక్షణ పొందుతున్నారు. అడపాదడపా మావోయిస్టు దాడులు చేసినా భద్రతా బలగాలు తిప్పికొడుతున్నాయి. సాధారణంగా ఎండాకాలంలో కూంబింగ్ నేడు వర్షాకాలంలో కూడా నిరంతరం కూంబింగ్ చేపట్టడం మావోలకు పెను సవాల్‌గా మారింది. ఇటువంటి తరుణంలో వచ్చిన వారోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహిస్తారా లేదా అసలు అడవిలో ఏం జరుగుతుంది అన్న ఉత్కంఠ సర్వత్రా వ్యక్తం అవుతుంది.

**-అడవిలో ఏం జరుగుతుంది ..?**

ఆదివారం నుంచి ప్రారంబమైన వారోత్సవాల నేపథ్యంలో అడవిలో ఎం జరుగుతుంది అన్న ఆందోళన ఏజెన్సీ ప్రాంత ప్రజానీకంలో నెలకొంది. వారోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నద్ధం అయిన మావోలు అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకుని ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. సంస్కరణ సభలో ఉద్యమంలో అసువులు బాసిన సహచర జవాన్లకు ఘననివాళులు అర్పించి వారి గుర్తుగా స్తూపాల నిర్మాణం చేపడతారు. ఎడాది కాలంలో ఉద్యమంలో జరిగిన ఆటుపోట్లు భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉద్యమాన్ని ఎలా ముందుకు నడిపించుకోవాలి అన్న చర్చతో పాటు కొత్త రిక్రూట్‌మెంట్ కేడర్ మనోధైర్యం చెపుతూ సంస్కరణ వారోత్సవాలు నిర్వహిస్తారు. అయితే అడవిలో జరిగే వారోత్సవాలపై నిఘా పెట్టిన ఇంటెలిజన్సీ వర్గాలు ఏం జరుగుతుంది అన్న కూపీ లాగుతోంది. వారోత్సవాల కట్టడికి పోలీసులు పలు చర్యలు తీసుకున్నారు. అటవీ ప్రాంతంలో జరిగే వారపు సంతలకు వెళ్లవద్దని వ్యాపారులకు హుకూం జారీ చేశారు. సంతల మాటున మావోయిస్టులకు కావాల్సిన వస్తువలు చేరవేస్తారనే దాంతో సంతలను నిలుదల చేశారు. తమ వేగులను అప్రమత్తం చేసి సంస్కరణ సభలు ఎక్కడ జరుగుతున్నాయి అనే కోణంలో ఆరా తీస్తున్నారు. వారోత్సవాల వేళ ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా నిఘాను కట్టుదిట్టం చేశారు. నిత్యం వాహన తనిఖీలు వారపు సంతకు వచ్చే ఆదివాసీలపై నిఘా ఉంచి అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వదిలేస్తున్నారు. రాత్రి సమయంలో గస్తీ నిర్వహించు మండలంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే మావోయిస్టు హిట్‌లిస్టులో ఉన్న వారితో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను అప్రమత్తం చేశారు. మూడు రోజుల క్రితం దామరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు సభ్యులు అశోక్ చనిపోవడంతో ఆజాద్ పేరిట లేఖ విడుదలైంది. అధికార పార్టీ, ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలని లేఖలో పేర్కొనడంతో అప్రమత్తం అయిన నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేశారు. వారంలో రోజుల పాటు మైదాన ప్రాంతానికి వెళ్లి తలదాచుకోవాలని ఇప్పటికే అధికార పార్టీ నాయకులకు తాఖీదు ఇచ్చారు. వారోత్సవాల విజయవంతానికి మావోలు తప్పికొట్టేందుకు పోలీసులు చేస్తున్న చర్యలతో అడవిలో ఏం జరుగుతుంది. ఎటు నుంచి ఏం వార్త వినాల్సి వస్తుందో అన్న ఆందోళన ఏజెన్సీ ప్రజానీకంలో నెలకొంది.




### బిఆర్ఎస్ కోసం....

## ఖమ్మం నడిబొడ్డున 38కోట్ల భూమి హాంఫట్

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటామనే అహంకారంతో పాటు మనల్ని ప్రశ్నించే ధైర్యం ఎవరికి ఉంటుందనే ధీమాతో అడ్డగోలుగా కోట్లాది విలువైన స్థలాన్ని కార్యాలయం కొరకు కాజేశారు. ఖమ్మం నడిబొడ్డున కేవలం గజం వంద రూపాయలకే కేటాయింపు చేసుకోవడమంటే "టిఆర్ఎస్ నాయకుల అహంభావం నవ్విపోదురుగాక, నాకేంటి చందంగా" అనిపిస్తోంది. విలువైన స్థలంలో ఓపెన్ మీటింగ్ హాల్, అంతర్గత సమావేశపు హాలు, విశాలమైన గదులతో నిర్మాణం చేసుకున్నారు.

**- అనుమతులు లేవు....**

సామాన్యుడు చిన్న ఇల్లు నిర్మించుకోవాలంటేనే ముందుగా మీ సేవకు వెళ్లి భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లతో సహా మున్సిపల్ నిబంధనల మేరకు ఇల్లును నిర్మించుకుంటామంటూ తగిన మొత్తంలో ఫీజులు చెల్లించాలి. అటు తర్వాత అధికారులు క్షేత్రస్థాయిలో అనుమతుల మేరకు ఇల్లు నిర్మాణం జరుగుతోందని ధృవీకరించాల్సి ఉంది. కానీ బిఆర్ఎస్ నేతలు చట్టాన్ని వాళ్ల చుట్టంగా చేసుకుని విలువైన భూమిని గజం వంద రూపాయలకు స్వాహా చేసిన వైనం తేటతెల్లమవ్వడంతో జిల్లా ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

## చినుకు పడిందా ..
## మా గల్లీలు యమ గలీజు

**-ఆదమరిచి నడిస్తే డ్రైనేజీలోనే ..**

**-గిరిజన పంచాయతీలపై శీతకన్నేసిన యంత్రాంగం**

సారపాక, ప్రభాతవార్త :



చిన్నపాటి చినుకులకే వీధుల్లోని రోడ్లు అన్ని చిత్తడి చిత్తడిగా మారి మయ గల్లీజుగా తయారవుతున్నాయి. ఇక ఆదమరిస్తే నడిచామా పక్కనే ఉన్న డ్రైనేజీలో పడాల్సిందే. సీసీ రోడ్ల నిర్మాణం కొరకు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయడమే స్థానికుల పనైంది. రోడ్డు మీద పేరుకుపోయిన బురదలో నడవడం స్థానికులకు శాపంగా మారింది. ఈ ఘటన ఎక్కడా కాదు .. బూర్గంపహాడ్ మండంలోని తాళ్ళగొమ్మూరు పంచాయతీ పరిధిలో. త్రాగునీటి కోసం ఓ మహిళ డ్రైనేజీ గోడ మీదుగా నడుస్తూ ఉండడం మనం చూడొచ్చున ఇటు కోయగూడెం, సారపాక పంచాయతీ పరిధే కాకుండా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఏ గల్లీగల్లీలో చూసినా ఇలాంటి రోడ్లు మనకు దర్శనమిస్తాయి. పాలకులు, అధికార యంత్రాంగం మారినా మండల పరిధిలోని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టక పోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఐటీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి మండల వ్యాప్తంగా ప్రతి గల్లీగల్లీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ముగిసిన జెడ్పీటీసీల పదవీకాలం





**- కొత్తగూడెం క్లబ్‌లో చివరి జెడ్పీ సర్వసభ్య సమావేశం**

**- జెడ్పీచైర్మన్, జెడ్పీటీసీలకు ఘనంగా వీడ్కోలు**

**- సన్మానించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు**

**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:**

జిల్లా ప్రజా పరిషత్ పాకలవర్గం చైర్మన్, జెడ్పీటీసీల పదవీ కాలం వచ్చేనెల 6వ తేదీతో ముగుస్తుంది. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో, అధికారుల ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం చివరి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని 21 మంది జెడ్పీటీసీలు పాల్గొన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుతో పాటు ఎమెనమల్యేలు కూనంనేని సాంబశివరావు, మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... పలువురు జెడ్పీటీసీలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ సమాజంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైందని అన్నారు. వారు ప్రజల కోసం నిత్యం పనిచేయాల్సిన అవసరం ఉంటుందని,



వారి సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలను నేరాలను అరికట్టడానికి పోలీసులు చేస్తున్న కృషికి ప్రజాప్రతినిధుల సహకారం కూడా కావాలని, అందుకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

# గంగదేవిపాడు సొసైటి చైర్మన్‌కు మాతృవియోగం





తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

గంగదేవిపాడు సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి తూము రంగమ్మ (85) గత కొంత కాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి తీసుకురాగా శనివారం రాత్రి మృతిచెందారు. మొన్నటి వరకు నూతనకల్ తాజా మాజీ సర్పంచ్‌గా పనిచేసిన తూము శ్రీను వీరభద్రరావుకు సోదరుడు. రంగమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

***సండ్ర, యుగంధర్ పరామర్శ....***

అనారోగ్యంతో మృతిచెందిన తూము రంగమ్మ పార్దీవదేహాన్ని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్‌లు సందర్శించి నివాళులర్పించారు. తూము కుటుంబంతో యుగంధర్‌కు సన్నిహిత సంబంధాలుండగా తూము శ్రీను బీఆర్ఎస్ పార్టీలో కొనసాగు తుండటంతో సండ్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ కె.వి.కృష్ణారావు రంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక కుమారుడు సొసైటీ చైర్మన్, మరో కుమారుడు మాజీ సర్పంచ్ కావడం, పెద్ద సంఖ్యలో బంధువర్గం ఉండడం, మిత్రులు, అనేక మంది నాయకులు రంగమ్మకు నివాళులు అర్పించారు.

## నేరాలు-దారుణాలు

### ఆర్టిసి బస్సు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

ఆర్టిసి బస్సు ఢీకొని ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం తల్లాడ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... మండల పరిధిలోని తెలగవరం గ్రామానికి చెందిన నల్లగొర్ల కృష్ణ తల్లాడ బస్టాండ్ ప్రాంగణంలో ద్విచక్ర వాహనంపై నుండి బయటకు వస్తుండగా ప్రమాదవశాత్తు ఆర్టిసి బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఈ విషయం తెలుసుకున్న తల్లాడ పోలీస్‌లు 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాలికల హైస్కూల్ విద్యార్థినులు

సత్తుపల్లి, జూలై 28, ప్రభాతవార్త:



సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన సిహెచ్. తిరుపతమ్మ, జి.ఉమ శ్రీ అనే విద్యార్థినులు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అసోసియేషన్ అథ్లెటిక్స్ మీట్ పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సీహెచ్. తిరుపతమ్మ, అథ్లెటిక్స్ మీట్ అథ్లెటిక్స్ మీట్ అండర్ 14 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో 1.26 సెకండ్లలో గమ్యాన్ని చేధించి ప్రథమస్థానం పొందింది. అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్ధిని జి. ఉమశ్రీ అండర్ 17 విభాగంలో జావెలిన్ త్రోలో 13.33 మి. విసిరి తృతీయ స్థానాన్ని సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలిపారు. వీరిద్దరు ఆగస్టు 7వ తేదీ నుండి హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. వీరిద్దరికి శిక్షణ ఇచ్చిన పీడి సిహెచ్ శ్రీదేవి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయినులు, ఆఫీస్ స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## బ్లడ్ కాన్సర్ బాబుకి యువ సేవా సమితి చేయూత



సత్తుపల్లి, జూలై 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపూరి కాలనీకి చెందిన జావీద్ అనే బాబుకు బ్లడ్ క్యాన్సర్ రావడంతో వైద్యం చేయించుకునే ఆర్దిక స్తోమత లేకపోవడంతో ఆ కుటుంబ సభ్యులు యువసేవా సమితిని ఆశ్రయించగా వారు దాతల సహకారంతో రూ. 19247లు ఆర్దిక సాయాన్ని యువ సేవా సమితి సభ్యులు హైదరాబాదులో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యువ సేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు మాట్లాడుతూ ఆర్దిక సహాయం అనగానే ముందుకు వచ్చి సహాయం తమ వంతు సహాయం అందజేసిన ప్రతి ఒక్క దాతకు యువ సేవా సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. మీరందించే ప్రోత్సాహంతో మునుముందు మరిన్ని సేవలందించేందుకు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేవా సమితి ప్రెసిడెంట్ పుట్ట నితిన్, యువ సేవా సమితి సభ్యులు అరెల్లి రవి, శశి, వడ్లూరి శివ, హరి, చెన్నూరి వెంకటేష్, వారి కొల్లు నరేష్, సాదు అఖిల్, గురువింద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో విష్ణుకి అంతిమ వీడ్కోలు

పాల్వంచ రూరల్, జూలై 28 - ప్రభాతవార్త:



పాల్వంచ డిగ్రీ కాలేజీలో విద్యార్థి అల్లూరి విష్ణు (20) దళిత విద్యార్థి మృతి పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. సానుభూతి తెలియజేస్తుంది. మూకుమ్మడి దాడిలో విద్యార్థి మృతికి గల కారణాలపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాల్వంచ పట్టణ కేంద్రంలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు తగు పోలీసు వారిచేత మనోవికాసానికి



సంబంధిత తరగతులు నిర్వహించాలని, చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అశ్రునయనాలతో విష్ణుకి అంతిమ వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఈ అంతిమయాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, రాంచరణ్, చరణ్‌లు పాల్గొన్నారు.

## బిగ్ టివి న్యూస్ ఆధ్వర్యంలో కంబాలపల్లిలో హెల్త్‌క్యాంపు

బయ్యారం,జూలై28,ప్రభాతవార్త

వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాదుల పట్ల మండల ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గార్ల, బయ్యారం బిగ్‌టివి న్యూస్ ప్రతినిధి పిల్లల నర్సింహారావు ఆధ్వర్యంలో మెగ హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ శిభిరానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు, ఈగల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, బోదకాలు, వాంతులు విరోచనాలపై వైద్యసిబ్బంది ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు తమతమ ఇండ్ల పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. సీజన్‌లో వచ్చే వ్యాదుల పట్ల ప్రజలు వైద్యులను సంప్రదించి వైద్యం తీసుకోవాలని సూచించారు. వైద్యులు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

## వాగులో మునిగిపోయిన గేదెల కాపరి - గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు



జూలూరుపాడు, జూలై 28 - ప్రభాతవార్త:

మండలంలోని కరివారిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం ఉదయం వాగు దాటుతుండగా ప్రమాదశాత్తు మునిగిపోయి చనిపోయిన



ఘటన చోటు చేసుకుంది. కరివారిగూడెంకు చెందిన రామవత్ వెంకటేశ్వర్లు గేదెలను కాస్తుంటారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గేదెలను మేపేందుకు కరివారిగూడెంలో



ఉన్న పెద్దవాగు చెక్‌డ్యాం వైపు తోలుకు వెళ్లాడు. ఈ క్రమంలో వాగు ఉద్రుతిని గమనించనిర వెంకటేశ్వర్లు వాగు దాటుతుండగా గల్లంతైన విషయాన్ని గేదెల కాపరి గమనించి విషయాన్ని స్థానికులకు తెలియజేశాడు. స్థానికులు వాగు వద్దకు వచ్చి గాలింపు చర్యలు చరేపట్టారు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఘటన స్థలానికి చేరుకొని ఎస్సై రాణా ప్రతాప్‌కు పలు సూచనలు చేశారు. వాగులో గాలింపు చేపట్టిన ఈతగాళ్లకు సాయంత్రం వాగులో మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనలో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఘటనా స్థం వద్దకు ఫైర్ సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది హాజరయ్యారు.

## నాలుగో వార్డు కౌన్సిలర్ మృతి

మరిపెడ,జూలై28,ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి నాలుగో వార్డు కౌన్సిలర్ మాచర్ల స్రవంతి (30) ఆదివారం ఉదయం మృతిచెందారు. స్రవంతి ఆదివారం ఉదయం కడుపునొప్పి లేస్తుందని చెప్పడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్ తీసుకెళ్తున్న క్రమంలో మార్గమద్యలో మృతిచెందినట్లు తెలిపారు.




# యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంతో నిత్యావసరాలు వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : అతి చిన్న వయస్సులో మరణించి ఆరుగురికి ప్రాణదానం చేసిన సిద్దు జ్ఞాపకార్థం దివ్యాంగులకు భద్రాచలం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర కాలనీలోని కార్పెంటర్స్ యూనియన్ కార్యాలయం నందు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమ పరివర్తకులు డా. భానుప్రసాద్, అవసన దానుబాబులు మాట్లాడుతూ .. సిద్దు చిన్నవయస్సులో మరణించి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని,



మరణం అనంతరం ఆరుగురి జీవితాల్లో వెలుగు నింపిందని, సిద్దులను ఆదర్శంగా తీసుకుని మరణం అనంతరం బ్రతికేలా, మూఢనమ్మకాలను వదిలి అవయవదానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు తాళ్లప్రగడ శేషుకుమారి, రేపల్లి పద్మ ,నల్లపోతుల రాణి, గొడ్ల జెస్సి, సత్యానంద శ్రీనివాస్, బర్ల జాన్‌కుమార్, బర్ల సునీత, గూడాల ఆనంద్, బర్ల వెంకట్, కడారి రితీష్, దుద్దుకూరి లక్ష్మయ్య, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు కోటి ప్రభాకర్, లంక యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, ఆళ్ల సత్యనారాయణ, భూక్య కిషన్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా, మహాజన మహిళ సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు కొప్పుల నాగమణి, అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత బాధితులకు రూ.20వేల నష్టపరిహారం అందించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం నన్నపనేని స్కూల్ నందు ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని సీపీయం పట్టణ కమిటీ బృందం పరిశీలించింది. పునరావాస కేంద్రంలోని వసతులు, భోజనాలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యం.బి.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గద్దం స్వామి మాట్లాడుతూ .. ప్రతి యేటా ప్రజలకు కాలనీవాసులకు వరద ముంపు తిప్పలు తప్పడం లేదని అన్నారు. భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వరద బాధితులకు నాణ్యమైన భోజన సదుపాయం అందజేయాలని కోరారు. అదేవిధంగా వారికి రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాలు

**-ఉత్తమ డ్రైవర్‌కు సన్మానం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా ఆదివారం డిపో గ్యారెజీ ఆవరణలో గ్యారెజీ సిబ్బంది, డ్రైవర్ల మధ్య సమన్వయం కార్యక్రమాన్ని డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు డ్రైవర్లు తమ సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మెకానికల్ మంచి డ్రైవింగ్ అలవాటు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అనంతరం ఉత్తమ మెకానిక్ అయిన ఎం.సాయిరామ్‌ను డిపో మేనేజర్ శాలువాతో సత్కరించి అభినందించారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం పట్టణంకు చెందిన బండారు కృష్ణయ్య రూ. 1,01,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సంఘాలకు పీవో ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త : ఆగష్టు 09వ తేదీన ఐటిడిఏ హెడ్ క్వార్టర్స్ భద్రాచలం నందు జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సంఘాల సభ్యులందరితో ఆగష్టు 01న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆదివాసీ సంఘాల ప్రాతినిధ్య సభ్యులందరూ 1,ఆగష్టున సాయంత్రం 4 గంటలకు ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగే కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## బోనాల పండుగ సందర్భంగా గిరిదర్బార్ రద్దు

భద్రాచలం, ప్రభాతవార్త : ఆషాడంలో బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆషాయం బోనాల పండుగ సెలవు సందర్భంగా ఐటిడిఏ యూనిట్ అధికారులు అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గిరిజనులు గమనించాలని కోరారు.

## ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టం

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా పరిషత్ చివరి సర్వ సభ్య సమావేశంతో పాటు జిల్లా పాలకమండలి సభ్యులుగా వచ్చే నెల 6వ తేదీన 5 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జడ్పీటీసీల పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్‌నాయక్‌లు బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. ప్రజలు తమకు ఇచ్చిన ఐదు సంవత్సరాల పరిపాలనకు సహకరించిన అధికారులు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు ఎంతో సహకరించారని కొనియాడారు. ప్రతి ప్రజాప్రతినిధి 5 సంవత్సరాలకు తన పదవికి వీడ్కోలు పలుకక తప్పదని అన్నారు. కరోనా, గోదావరి వరదల వంటి సమయాల్లో మండల అధికారులు పార్టీ శ్రేణులకలతో కలిసికట్టుగా తమ వంతు సహాయ సహకారాలు అందించారన్నారు. చివరి పాలకవర్గ సమావేశంలో బూర్గంపహాడ్ మండలంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన వైద్యం, పారిశుధ్య అంశాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సత్వరమే అధికారులు ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ పీఎస్‌పీడీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి

సారపాక, ప్రభాతవార్త : ఐటీసీ పీఎస్‌పీడీ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ కార్మికుల గేట్లో కరపత్రాలను పంచుతూ వారి సమస్యలను యాజమాన్యంకు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరి ఎస్కే పాషా మాట్లాడుతూ .. కాంట్రాక్టర్లు 10వ తేదీ లోపు చెల్లించకపోతే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మికులు పడుతున్న బాధలను వివరించారు. కందాల వెంకటరెడ్డి, మర్రి వెంకట్, బత్తుల గోపాల్‌రెడ్డి, డి.రాము, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో అధికారులు, నాయకుల పర్యటన

సారపాక, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆదివారం అధికారులు, నాయకులు కలిసి పర్యటించారు. బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలో గల గాంధీనగర్, ఎస్సీకాలనీ, మోతెపట్టినగర్, వరద ముంపునకు గురైన ప్రాంతాలను, పొలాలను అధికారులు, నాయకులు కలిసి పరిశీలించారు. ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించి భోజన వసతి కల్పించినట్లు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రంలో బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, టిఫిన్, భోజన వసతి కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరద గోదావరిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ఎం.డి.ముజాహిదుద్దీన్, యంపీడీవో జమలారెడ్డి, ఎస్సై రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు బెల్లకొండ రామారావు, సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వరద బాధితులకు సహాయ సహకారాలు అందించారు.

## పునరావాస కేంద్రాలలో పులిహోర ప్యాకెట్లు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం గోదావరి వరద ప్రభావంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు పునరావాస కేంద్రాలలో మదర్‌ఎన్జీవో స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాగంటి వెంకటేశ్వరరావు గోదావరి వరద ప్రభావ నిర్వాసితులకు అక్కడే ఉంటూ సేవలందిస్తున్న సిబ్బందికి పులిహోర ప్యాకెట్లను పంచిపెట్టారు. అలాగే గతంలో కూడా వరదలు వచ్చినప్పుడు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, సుభాష్‌నగర్ తదితర ముంపు ఆవాస కేంద్రాలలో 500 మందికి దుప్పట్లు, చెప్పులు మదర్ ఎన్జీవో వితరణ చేశారు. గోదావరి ఉధృతాన్ని నిర్వాసితులకు మరిన్ని సేవలు అందించడానికి, అధికారులకు సిబ్బందికి సహాయ సహకారాలు తమ వంతుగా అందించడానికి మదర్ ఎన్జీవో అన్నివేళలా ముందుంటుందని తెలియజేశారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

**- భిన్నత్వంలో ఏకత్వం చాటేవే పండుగలు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, జూలై 28 - (ప్రభాతవార్త):*

పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ ఏరియా మహంకాళి అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న ఆషాడమాసం బోనాల జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో జరిగిన ఛండీ హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా



ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యేకు శాలువ కప్పి సన్మానించారు. అనాదిగా వసునతన్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతీ ఒక్కరూ భక్తిమార్గంలో నడిస్తే సమాజం



ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతీ ఒక్కరూ సంతోషంగా చేసుకునే పండుగను కలిసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాబీర్‌పాషా, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్‌కుమార్, నాయకులు పలనాటి ప్రశాంత్, గోనె సురేష్, ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించడానికి కొత్త సాంకేతిక పద్దతులు

**- విద్యుత్‌శాఖ ఎస్ఈ భీకంసింగన**

*కొత్తగూడెం, జూలై 28 - (ప్రభాతవార్త):*

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో వినియోగదారులకు త్వరితగతిన సేవలందించడానికి కొత్త సాంకేతిక పద్దతులను అవలంభిస్తున్నామని ఎస్ఈ భీకంసింగ్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ స్టోర్ విధానాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. సంబంధిత సెక్షన్ ఏఈ, మొదటగా ఒక పనికి కావాల్సిన మెటీరియల్స్‌స్టాక్ ఉందో లేదో సాప్ స్టాప్ వేర్‌లో అన్‌లైన్‌లో చూసుకొని ఆ మెటీరియల్స్‌ను రిజర్వు చేసుకుంటారని



అన్నారు. రిజర్వు చేసుకున్న మెటీరియల్స్ తాలూకు సమాచారం ఎస్ఏపీ వర్క్ ఫ్లో ద్వారా సంబంధిత ఏడీఈకి, తర్వాత స్టోర్స్‌కి వర్క్ ఫ్లో ద్వారా ఆన్‌లైన్‌లో వెళ్తుందని, మెటీరియల్స్ తీసుకునే అధికారికి, ఏ రోజు మెటీరియల్స్ తీసుకోవడానికి రావాలో ఆ తేదీని సమయానికి మెసేజ్, ఎస్ఏపీ మెయిల్ రూపంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి అవుతాయని అన్నారు. ఆన్‌లైన్ ప్రవేశపెట్టకముందు కావాల్సిన మెటీరియల్ లిస్టును ప్రింట్ తీసుకొని సంతకాలు తీసుకొని ఆ పేపర్ సంబంధిత అధికారికి అందజేసి సామాగ్రి తీసుకుంటూవాల్సి ఉండేదని, ఈ సేమస్యను అధిగమించడానికి ఈ స్టోర్ విధానాన్ని సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు సాప్ టీం చేస్తారని అన్నారు. సాంకేతిక విధానాన్ని అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా 24 గంటలు అందిస్తున్నామని ఎస్ఈ తెలిపారు.

# నడుం బిగించిన గ్రామస్తులు...

**- రోడ్డును శుభ్రం చేసుకున్న అనిసెట్టిపల్లి గ్రామస్తులు**

*లక్ష్మీదేవిపల్లి, జూలై 28 - (ప్రభాతవార్త):*

తమ గ్రామంలో నెలకొన్న సమస్య గురించి అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు... వారంతా పెడచెవిన పెట్టారు... అసలే వర్షాకాలం అపై అంతర్గత రోడ్లపై బురద ఎక్కువగా పేరుకపోవడంతో నడవటానికి, వాహనాలు











వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామస్తులంతా నడుం బిగించారు. అనిసెట్టిపల్లి వెలిశాల బజార్ బోరింగ్ సెంటర్ వద్ద రోడ్డు అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే శుభ్రం చేసుకున్నారు., దోమల మందు కూడా పిచికారి చేయడం లేదని, పంచాయతీ సిబ్బంది రోజూ చూస్తేనే ఉన్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నేడు ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై28 - (ప్రభాతవార్త):*

బోనాల పండుగను పురస్కరించుకొని నేడు (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా సెలవురోజుగా ప్రకటించడంతో అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## టీఎంపీడీవోల రాష్ట్రకార్యవర్గం ఎన్నిక



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై28 - (ప్రభాతవార్త):*

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం (టీఎంపీడీవో) రాష్ట్ర అధ్యక్ష, అసోసియేట్ అధ్యక్ష పదవులకు జిల్లా ఎంపీడీవోలు ఎన్నికయ్యారు. ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని జడ్పీ కార్యాలయంలో సంఘ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి, సంఘ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా టీ.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా ధన్‌సింగ్ ఎన్నికయ్యారు. వీరిని సంఘ కార్యవర్గ నాయకులు, అధికారులు అభినందించారు.

## చాకలి ఐలమ్మ పోరాటం సమాజం మరువదు



*లక్ష్మీదేవిపల్లి, జూలై 28 - (ప్రభాతవార్త):*

చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదని శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ అన్నారు. మండలంలోని శ్రీనగర్‌పంచాయతీలో పరిధిలో ఆషాడమాసం సందర్భంగా రజకుల కుల దైవమైన మడేలమ్మ స్వామికి బో నాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ వారసులు, వారి మనుమడు రామచంద్రం, ముని మనవరాలు శ్వేత ఐలమ్మ, ముని మనవడు సంపత్ కుమార్ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్ల అకృత్యాలకు ఎదురొడ్డి నిలబడ్డ ధీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంద్రాల దుర్గయ్య, బోరింగ్ శంకర్, నేరెళ్ల రమేష్, నాగేందర్, సత్యం, సాయిలు, రజాక్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

*గార్ల, జూలై28 (ప్రభాతవార్త):*

క్షణికావేశానికి గురై గడ్డిమందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాధసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చిన్నబంజరా తండా గ్రామానికి చెందిన బాణోత్ శ్రీనివాస్(23) శేరిపురం పంచాయితీ చెవిటితండాకు చెందిన ధరావత్ సుమతితో వివాహం కాగా వీరికి పాప సంతానం కలిగింది. బతుకు తెరువు కోసం చెవిటి తండాలోనే ఉంటు సూతారి, కూలీపనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 25న మోటారు సైకిల్ ఫైనాన్స్ సొమ్ము చెల్లించే విషయంలో బార్యభర్త,ల మద్య చిన్నపాటి గొడవ జరగడంతో క్షణికావేశానికి గురై కూలీపనికి వెళ్తున్నానని ఇంట్లో భార్యకు చెప్పి గార్ల సమీపం లోని అప్పసముద్రం చెరువు కట్టపై గడ్డిమందు తాగి పడిపోవడంతో అటుగా వెళ్తున్న బాటసారులు చూసి మృతుడు శ్రీనివాస్ తమ్ముడికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా బంధువులతో కలిసి వచ్చి గార్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## చిన్నారిని అభినందించిన కలెక్టర్



*చుంచుపల్లి, జూలై 28 - ప్రభాతవార్త:*
ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ప్రకృతి ప్రేమికుడు పర్యావరణ పరిరక్షణ కోసం గత రెండు సంవత్సరాలుగా ప్రతీ రోజు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ విభాగంలో ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మూడ్ అభిమిత్ర అవార్డును అందుకున్నారు. గత రెండేళ్లుగా ప్రతీరోజు మొక్కలు నాటుతున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి మొక్కను అందజేశారు. అనంతరం కలెక్టర్ చిన్నారి అభిమిత్రను ప్రత్యేకంగా అభినందించారు. చిన్నతనం నుంచి మొక్కలు నాటే అలవాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.

## చలువాది ఇంటికి వెళ్లిన దారా



*పాల్వంచ టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:*
ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దారా రమేష్ మొట్టమొదటిసారి అధ్యక్షుడి హోదాలో పాల్వంచ మండల అధ్యక్షులు చలువాది ప్రకాష్ ఇంటికి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభను బలోపేతం చేయడానికి నూతన సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి వచ్చారు. ఈసందర్భంగా పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు చలువాది ప్రకాష్, మహిళా గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, గుబ్బ దుర్గ, వంకధార ఇందిరా, కటుకూరి అనూష, వంద మందితో నూతన సభ్యత్వం స్వీకరించే కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమలో దారా నరసింహారావు, దారా నగేష్, దారా ధీరజ్, గడ్డల కల్యాణి, కొప్పరపు సౌజన్య, వారణాసి ధనలక్ష్మి పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# బాధ్యతతో పనిచేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

*- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సమిష్టిగా కృషి చేయాలి- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని*

*కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:*
అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతతో సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య





అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ... ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు సమస్యలు పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన బాధనయత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, మున్సిపల్, గ్రామ పంచాయతీ శాఖల పారిశుధ్య, విభాగాలు, అటవీశాఖలు కీలకమైనవి, ఈ శాఖలు ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీతారామా ప్రాజెక్టు డిజైన్ మారనచడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరుతాయనే విషయాన్ని పలుమార్లు ప్రరభుత్వం పెద్దల దృష్టిల తీసుకెళ్లానని ఈ విషయంలో వెనక్కు తగ్గేదిలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాలనార్నరు. మున్సిపల్, పంచాయతీ శాఖలు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,



డీసీసీబీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, పలుశాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



*పాల్వంచ టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:*
ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడిలో మృతి చెందిన అల్లూరి విష్ణు మృతదేహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని అడిగి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. విష్ణు మృతికి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని పోలీసు అధికారులను కోరారు. ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు మృతి బాధాకరం అని, కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, దారా శ్రీనివాస్, వైఎస్ గిరి, వర్కా అజిత్, గుండాల సృజన, పారిపర్తి రాజు, లాల్‌పాషా, జిలానీ అశోక్‌లు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పట్టణ, మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*పాల్వంచ టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:*



ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ, మండల నూతన కమిటీని స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన 2వ మహాసభలో పట్టణ అధ్యక్షుడిగా అన్నారపు వెంకటేశ్వర్లు కార్యదర్శిగా ఇట్టి వెంకట్రావ్‌లను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కోరె కృష్ణ, నరహరి నాగేశ్వరరావు, శెట్టి చేరాలు, వైఎస్ గిరి, ఎస్‌ఏ రెహమాన్, వెంకటమణి, చంచల్పురి శీను, సహాయ కార్యదర్శిగా కాసర్ల రామారావు, వై.వెంకట్రామయ్య, జకరయ్య, శివరామకృష్ణ, ప్రభావతి, అల్లి కాంతయ్య, రాముతో పాటు 22 మంది కౌన్సిల్ సభ్యులు 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

*గార్ల, జులై28 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మత్స్యశాఖ సొసైటికి అందిస్తున్న ప్రోత్సహకాన్ని సంక్షేమఫలాలను సద్వినియోగం చేసుకుంటు ఆర్థికంగా ఎదగాలని శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. పుల్లూరు పంచాయితీలో గిరిజన మత్స్యకారుల సొసైటి నూతన కమిటి సభ్యులకు సొసైటి జారిచేసిన గుర్తింపు కార్డులను సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మత్స్యసొసైటి సంఘంతో కలిసి మత్స్య సొసైటి నూతన సభ్యులకు అందిజేశారు. అన్ని వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకొని సొసైటిని బలోపేతం చేసుకుంటు మత్స్యకారులు అభ్యున్నతిని సాధించాలని కోరారు.

## మతసామరస్యానికి ప్రతీక కౌడిపిరీల మొహరం

*పాల్వంచ టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:*



మత సామరస్యానికి, కులమతాలకు అతీతంగా చేసుకునేవే ముస్లీంల కౌడీపీరీల మొహరం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలోని నిర్వహిస్తున్న కౌడిపీరీల మండపాన్ని కొత్వాల సందర్శించారు. ముస్లీం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అన్ని మతాలు, కులాలు ఒక్కటే అని, హిందూ, ముస్లీం, క్రైస్తవులు బాయిబాయిలు అంటూ ముస్లీంల పీరీల మహోత్సవం జరుపుతారనార్నరు. ఈ కార్యక్రమంలో బరపటి వాసుదేవరావు, వజ్జల రాము, ఖాజామియా, బాబుమియా, అజ్మత్ ఆలీ, యాకూబ్ ఆలీ, యాకూబ్ మియా, బాష, బషీర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మీ అమ్మవారి జాతర



*కొత్తగూడెం టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:*
నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడిలో ఆషాడమాస బోనాల పండుగను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎంపీటీసీ అచ్చా నాగమణి, పెనగడప మాజీ సర్పంచ్ మాలోత్ కళావతి, అంబేద్కర్‌నగర్ మాజీ సర్పంచ్ మాలోత్ జగదాంబ, చుంచుపల్లి మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ముగితే కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ కట్ట సంతోష్, మాజీ వార్డు మెంబర్ అల్లి వినయ్, కట్ట సాంబి, అల్లి నాగయ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మధిరరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రస్మా మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత సూరపునేని శేషకుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేశారు. ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ పంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులైన ఎంపికైన శ్రీనిధి స్కూల్‌కు చెందిన కన్నెపోగు నాగరాజు, వేల్పుల ఉష, శ్రీభాస్కరా స్కూల్‌కు చెందిన సాలిక వాసు, పి.కాటయ్య, సెయింట్ ప్రాన్సిస్ స్కూల్‌కు చెందిన వెంకటనారాయణ, జ్యోతి, అనియమ్మ, జయలక్ష్మి, భరత్ స్కూల్‌కు చెందిన పీఎల్.కోటేశ్వరి, ఠాగూర్ స్కూల్‌కు చెందిన ఎండీ.సలీం, వివేకానంద, బనిగండ్లపాడు స్కూల్‌కు చెందిన రత్నకుమార్, ప్రగతి స్కూల్‌కు చెందిన కె.మాధవి, మడుపల్లి సరస్వతీ స్కూల్‌కు చెందిన వై.శ్రీనివాస్, మర్లపాడు సాయిశ్రీగీత స్కూల్‌కు చెందిన కె.శ్రీనివాసరావు, దెందుకూరు శారదా స్కూల్‌కు చెందిన కె.కృష్ణవేణిలకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీఈవో సోమశేఖరశర్మ చేతులమీదుగా అవార్డులను ప్రధానం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను మధిర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బట్టా అంజన్‌బాబు, సూర్యనారాయణ, ట్రెజరర్ శ్రీనివాసరావులు అభినందించారు.

## మండలాభివృద్ధికి సహకరించినందరికీ కృతజ్ఞతలు

### సమావేశానికి హాజరు కాని అధికారులపై ఆగ్రహం...



**చింతకాని,జూలై 28, ప్రభాతవార్త :**
5ఏళ్ళ పాటు మండల అభివృద్ధికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు అని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ సభ్యులు తిరుపతి కిషోర్‌లు పేర్కొన్నారు. స్దానిక మండల ప్రజా పరిషత్‌లో ఆదివారం చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చాలా మంది పంచాయితీ కార్యదర్శులు కొందరు అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ పర్సగాని తిరుపతి, కిషోర్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌కు ఎంపీడీవోలను కోరారు. మాకు ఇంకా 8రోజులు పదవి ఉంది. 8రోజులలో మేమేంటో చూపిస్దామని మండిపడ్డారు. కనీసం చివరి వీడ్కోలు సమావేశానికి పంచాయితీ కార్యదర్శులు హాజరు కాకప్వోడం చాలా బాధాకరమన్నారు. అనంతరం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి జడ్పీటీసీ , ఎంపీపీలను శాలువాలతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రామయ్య, తహాశీల్దార్ కె అనంతరాజు, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా॥ అల్తాప్, వ్యవసాయ శాఖాధికారి పల్లెల నాగయ్య, పాల్గొన్నారు.

## జెడ్పీచైర్మన్‌ను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు



**కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:**
జిల్లా ప్రజా పరిషత్ పాకలవర్గ వీడ్కోలు కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్‌గా పదవీ విరమణ చేస్తున్న జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కంచర్లకు తలపాక ధరింపజేసి పుష్పగుచ్ఛాలు అందించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారని, ఆయన చేసిన పోరాటాలకు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నఇర్వహించడం తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి వ్యక్తిగా కంచర్ల చంద్రశేఖర్‌రావు ఉంటారని అన్నారు. భార్యాభర్తలు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్, భీముడు, రుక్మిణి, చిలక రాజయ్య, కంభంపాటి కోటేశ్వరరావు, జల్లి కిరణ్, కొమరయ్య, మల్లారపు జానీ బాయ్, నాగేశ్వరరావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోలేటి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి



**చింతకాని, జూలై 28, ప్రభాతవార్త :**
మండల పరిధిలో జగన్నాధపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోలేటి సూర్యప్రకాష్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... సూర్యప్రకాష్ లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. అలాంటి మంచి నాయకుడు గ్రామానికి గ్రామ ప్రజలకు చేసిన సేవలు మరువలేమన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఆయన ఇద్దరు కుమారులను అధైర్య పడవద్దని అమ్మని జాగ్రత్తగా చూసుకోవాలని, ఇద్దరు కుమార్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు బోర్ర రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటా రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, చింతకాని సొసైటీ అద్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, కిలారి మనోహర్, మందనపు శ్రీను, కన్నెబోయిన సీతారామయ్య, కోపూరి రాదా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటికి ఎటానమస్ హోదా

### యాప్సెట్ కౌన్సిలింగ్ పోర్టల్‌లో తొలి ప్రాధాన్యత
### ఎస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

**ఖమ్మం విద్యావిభాగం, జూలై 28, ప్రభాతవార్త:**
ఇటీవలఎస్‌బిఐటి కళాశాలకు యూజీసీ న్యూఢిల్లీ వారు 10 సంవత్సరాల పాటు ఎటానమస్ హోదాను కేటాయించిన నేపథ్యంలో ఈ ఎటానమస్ హోదాను జెఎన్టీయూ హైద్రాబాద్ వారు కూడా అప్రూవల్ చేయగా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారు అప్పెట్(యాప్సెట్) కౌన్సిలింగ్ పోర్టల్లో ఎస్‌బిఐటి కళాశాలను ఎటానమస్‌గా గుర్తించడం జరిగిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దీనికి ఆయన



జెఎన్టీయూ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం, స్టేట్ కౌన్సిల్ అధికారులకు,యాప్సెట్ కన్వీనర్ శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటానమస్ కళాశాలలో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్దులు సూదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఎటానమస్ హోదా వలన ఎస్‌బిఐటిలో విద్యను అభ్యసించే విద్యార్దులకు ఉత్తమ అకాడమిక్స్, ట్రైనింగ్ పేరెన్నికగన్న బహుళ జాతి సంస్థలలో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. కావున విద్యార్దులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని కౌన్సిలింగ్‌లో ఎస్‌బిఐటి కళాశాలను తమ తొలి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా బోనాల సంబరాలు





**మధిరరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో ఆషాడమాసం సందర్బంగా గంగమ్మ దేవాలయంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల



సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పువాయిద్యాలు, నృత్యాలు, మేళతాళాలతో దేవాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## పేద ముస్లిం కుటుంబానికి దుస్తుల పంపిణీ





**మధిరరూరల్, జూలై 28, ప్రభాతవార్త:**
మధిరలోని ఆజాద్‌రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత దుస్తుల కేంద్రం ద్వారా ఆదివారం పేద ముస్లిం కుటుంబానికి దుస్తులను పంపిణీ చేశారు. మధిర స్టేషన్ రోడ్డులో అద్దె ఇంట్లో నివాసముంటున్న దీర్ఘకాలిక అనారోగ్యం నుంచి కోలుకుంటున్న పేద ముస్లిం కుటుంబానికి ఒక సంవత్సరానికి సరిపడా దుస్తులను అందజేశారు. ఈ కేంద్రానికి మధిర పట్టణంలోని పలువురు దాతలు తమ పాత దుస్తులను అందించటం జరుగుతుంది. కొండయ్య బృందం సభ్యులు ఈ దుస్తులను సేకరించి పలు పేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై28,ప్రభాతవార్త**
వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరసాని సురేందర్‌రడ్డె అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా చింతల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా బీసు అశోక్, ఉపాధ్యక్షులుగా మంగిలాల్, సహాయ కార్యదర్శిగా డిల్లీ రమేష్, కార్యవర్గ సభ్యులుగా రాజు, కరుణాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గండుగులపల్లిలో ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**ఉపాధి ముసుగులో ఎర్రమట్టి తవ్వకాలు**

**గిరిజనుల పేరుతో గిరిజనేతరుడి దందా**

**ప్రశ్నించే వారికి బెదిరింపులు**

**పెట్రేగి పోతున్న వినాయక నర్సరీ యజమాని నిర్వాకం**



దమ్మపేట, జూలై 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఓ నర్సరీ యజమాని ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ లక్షలు గడిస్తున్నాడు. ప్రశ్నించే వారిపై దాదా గిరి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శివ అనే వ్యక్తి దాదాపు 30 ఎకరాల్లో వినాయక నర్సరీని నడుపుతున్నాడు. మండలంలో నడుస్తున్న మిగతా నర్సరీలకు భిన్నంగా ఈ నర్సరీలో సాగుతుంది. ఈ నర్సరీ రూటే సపరేటుగా కనిపిస్తుంది. ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీలో అమాయక గిరిజనుల నుండి భూములను లీజులకు తీసుకొని అక్రమార్జనే ధ్యేయంగా లక్షలు గడిస్తున్నాడు. కొందరికి ఉపాధి కల్పిస్తున్న ముసుగులో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ సొమ్ములు చేసుకోవడం, మొక్కలకు అవసరమైన వెదురును అక్రమంగా తరలించడం ఇక్కడ నిత్యం జరుగుతున్న తతంగం. అమాయక గిరిజనుల పేరిట భూములను లీజులకు తీసుకొని ఆ గిరిజనుల పేరిటే విద్యుత్ కనెక్షన్లు, స్తంభాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఇతర సబ్సిడీలు కూడా పొందుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే నాకు రాజకీయ నాయకుల అండ ఉందని నన్నేమి చేయలేరని సదరు వ్యక్తులపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఫారెస్ట్, మైనింగ్, ఉద్యాన శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఇదిలా ఉంటే సదరు వ్యక్తి భూములు లీజ్‌కు తీసుకొని గడువు ముగిసినప్పటికి లీజు సమయం పెంచుకుంటూ భూ యజమానులకు భూములు అప్పగించకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజనుల అమాయకత్వంతో వాల్టా చట్టాన్ని నీరుగారుస్తున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా కొన్ని ఆదివాసీ సంఘాల సమాచారం మరకు మత్తుకు ఉపయోగించే ఔషధ మొక్కలు ఈ నర్సరీలో సరఫరా చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో వినాయక నర్సరీ తతంగంపై ఆ ప్రాంత ఆదివాసీ సంఘాలు బహిరంగంగానే మండిపడుతున్నాయి. వార్తల కోసం వెళ్ళే పాత్రికేయులపై దాడులు చేయడానికి కూడ వెనకాడటం లేదంటే సదరు నర్సరీ యజమాని అవలంబిస్తున్న తీరు ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తూ అధికారులకు ఆమ్యామ్యాలు ఇస్తూ అక్రమార్జనే ధ్యేయంగా ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నట్లు ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంచితే కనీసం పంచాయతీకి వాణిజ్య పన్ను కూడా కట్టడం లేదనే ఆరోపణలు కూడా ఉండటం గమనార్హం. ఏజెన్సీ ప్రాంతంలో నర్సరీ నడపాలంటే పాటించాల్సిన విధి విధానాలు ఏమీ పాటించకుండా అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ, వెదురు కలపను అక్రమంగా రవాణా చేయించుకుంటూ అమాయక గిరిజనుల శ్రమ దోపిడి చేస్తూ అధికారుల కళ్ళు గప్పి సాగిస్తున్న ఈ నర్సరీ నిర్వాకంపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో, ఆదివాసి గిరిజన సంఘాలు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



## కోల్ బ్లాక్‌ల వేలం ఆపాలి

**3న మణుగూరులో సింగరేణి పరిరక్షణ యాత్ర**

**సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

తెలంగాణలోని కోల్ బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కోల్ బ్లాక్‌ల వేలం పాట ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు సీపీఎం కార్యాలయం శ్రామిక భవన్ నందు జరిగిన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ యాత్ర పై సదస్సు నిర్వహించారు. ఈ నెల 9న బెల్లంపల్లి ఏరియాలో ప్రారంభమైన సీపీఎం సింగరేణి పరిరక్షణ యాత్ర ఆగస్టు 5న కొత్తగూడెంలో ముగుస్తుందని అన్నారు. ఆగస్టు 3న సింగరేణి పరిరక్షణ యాత్ర మణుగూరులోకి 3 గంటలకు ప్రవేశిస్తుందని, పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు సభ ఉంటుందని పెద్ద ఎత్తున కార్మిక వర్గం అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొల్లం రాజు, శైలజా, వెంకన్న, సదానందం, ఉత్తమ్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సంక్షేమంపై నిర్లక్ష్యం

**సింగరేణి హాస్పిటల్‌లో అన్ని సమస్యలే**

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఉద్యోగుల సంక్షేమంపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా కాలనీల్లో, మైన్స్, డిపార్టుమెంట్‌ల వద్ద దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, పిచ్చి మొక్కలు, చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఏరియాలో ఫాగింగ్ నిర్వహించలేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోలేదని అన్నారు. సింగరేణి ఆసుపత్రిలో అన్ని సమస్యలే ఉన్నాయని అన్నారు. కాజువాలిటీలో ఏసీలు పని చేయడంలేదన్నారు. కరెంటు ట్రిప్ అయితే స్పందనే కరువైందన్నారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమంపై యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటికే అనేక మార్లు ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అయినప్పటికీ స్పందన లేదని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

**ఇంత నిర్లక్ష్యమా...**

సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల ఆరోగ్యంపట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఇటీవల కారులో గ్యాస్ సిలిండర్ పేలి కారు దగ్ధం కావడంతోపాటు అందులో ప్రయాణిస్తున్న సింగరేణి ఉద్యోగి రామోహన్‌రావు అతని భార్య జోస్నా రాణి ఇద్దరూ గాయాలపాలైతే కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం భార్యభర్తలు ఇద్దరిని హైద్రాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తరలిస్తే 5 గంటల వరకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోలేదని అన్నారు. ఈ విషయంపై యాజమాన్యం ఏమాత్రం కూడా స్పందించడంలేదని అన్నారు. 5 గంటల తర్వాత వెల్‌నెస్ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందన్నారు. ఇంత నిర్లక్ష్యంగా కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రి డాక్టర్లు, సింగరేణి యాజమాన్యం ఎందుకు వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రి నుండి హైద్రాబాద్‌కు రిఫర్ చేసిన తర్వాత భార్యభర్తలు ఇద్దర్ని పట్టించుకోలేదని, కంపెనీ పరిస్థితి దారుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు పుల్లారావు, సురేందర్ పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



2024 -2025 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) నందు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషన్ గ్రూపులలో మిగిలిన సీట్ల భర్తీ చేయడం కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు గిరిజన గురుకుల కళాశాల (బాలికలు) భద్రాచలం నందు, ఇటీవలే పదవ తరగతి (2023 -2024) పూర్తయిన రెగ్యులర్ విద్యార్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో (టీసీ, ఎస్ఎస్‌సీ మార్క్స్/ఆర్యాన్/పీహెచ్‌సీ సర్టిఫికేట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో)తో పైన చూపిన తేదీలో కౌన్సిలింగ్ సెంటర్ నందు హాజరు కావాలని, గ్రామీణ ప్రాంత వాసుల వారికి రూ.1,50,000, పట్టణ వాసులకు రూ.2లక్షల ఆదాయం కలిగిన వారు అర్హులని తెలియజేశారు. కావున ఈ సదావకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, కే.నాగార్జునరావు ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ తెలిపారు.

# ఏమిటీ నిర్బంధం...!



**-తమ పిల్లలను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులను అడ్డుకున్న ఏకలవ్య పాఠశాల సిబ్బంది**

**-సెలవు రోజుల్లో కూడా తమ పిల్లలతో మాట్లాడనివ్వరా ..?**

**-ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సెలవు దినాల్లో తమ పిల్లలు ఎలా ఉన్నారని వారి మంచిచెడ్డలు తెలుసుకోవడానికి, వారిని కలిసి మాట్లాడడానికి ఏకలవ్య ఆశ్రమ పాఠశాలకు వెళ్ళిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బంది ప్రవర్తించిన తీరు తల్లిదండ్రులను బాధించింది. దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న తమ విద్యార్థులను కలిసేందుకు ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్ళారు. దీంతో పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది అందుకు అనుమతించకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని పాఠశాల వద్ద ఉన్న చెట్లకిందనే వేచి చూశారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయిన తరువాత సెలవు దినాల్లో తమ పిల్లలకు కావాల్సిన సామాగ్రి పలకరింపు కోసం ఆశ్రమ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులను ఆశ్రమ పాఠశాలలోనే నిర్బంధించి తల్లిదండ్రులను కలవకుండా చేయడం అన్యాయమని తల్లిదండ్రులు వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు విచారించి సెలవు దినాల్లో తమ పిల్లలను పలకరించేందుకు అనుమతి ఇవ్వాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల





**ఆరు వందల పడకల ఆస్పత్రిగా ఏర్పాట్లు**

**రోగులకు మెరుగైన వైద్యం అందించాలి**

**అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు**

**ఖమ్మం, జులై 28, ప్రభాతవార్త:**
జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి 6వందల పడకల ఆస్పత్రిగా ఏర్పాట్లు చేయనున్నట్లు, ప్రస్తుతం 450 పడకలే ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారని, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో అవుట్ పేషంట్, ఇన్‌పేషంట్ అందిస్తున్న సౌకర్యాలు సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. మాతా శిశు కేంద్రం ఎదురుగా డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలన్నారు. ఆసుపత్రిలో వైద్యు లు, సిబ్బంది హాజరును పరిశీలించారు. వారంలో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగుపర్చాలని, ఆసు పత్రి లోపల, ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. వైద్యంపై ప్రభుత్వం ప్రత్యే క దృష్టి పెట్టినట్లు, కోట్లాది నిధులతో ఆసు పత్రుల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పనకు చర్య లు చేపడుతున్నట్లు, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యాదికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైద్యాదికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం

**సంస్మరణ సభలో వక్తలు**





**కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త:**
అట్టడుగు వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి అనేక పోరాటాలు నాయకత్వం వహించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం చాలా ఆదర్శమని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఆదివారం నాడు ఖమ్మంనగరంలో ఎస్‌ఆర్‌గార్డెన్‌లో నిర్వహించిన రాయల్ చంద్రశేఖర్ సంస్కరణ సభలో మాట్లాడుతూ చలాకీగా చురుకుగా భౌతిక స్థితిలో ఉన్న చంద్రశేఖర్ ఆకాల మరణం సమాజానికి తీరని లోటుని అన్నారు. సామాజిక శక్తులకు పురోగమి వాదులకు కమ్యూనిస్టులకు విప్లవాదులకు జీవితం చాలా అమూల్యమైనది విలువైనది అలాంటి విలువైన జీవితాన్ని చివరి వరకు ప్రజలకు అంకితం చేసినవాడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అని ఆయన కొనియాడారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యక విలువలు ధ్వంసం అవుతున్న ఈ సమయంలో చంద్రశేఖర్ లాంటి పోరాట యోదులు అవసరమున్నది. ఈ సమయంలో చంద్రశేఖర్ మృతి చెందటం విచారకరమని ఆయన అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడాలే తప్ప క్షణాకావేశాలకు గురికావడం అంగీకరించరానిదని ఆయన గుర్తు చేశారు. చంద్రశేఖర్ జీవితాంతం పేద రైతులు గిరిజనులు ఆదివాసీల కోసం అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని లక్షలాది ఎకరాల పోడు భూముల పోరాటానికి నాయకత్వం వహించిన మహానీయుడని కొనియాడారు. రాయల్ చంద్రశేఖర్ మంచి మృగ్యసభావి విశాల హృదయం కలవాలని జీవితాంతం సిద్ధాంతానికి ఆచరణకు కట్టుబడి క్రమశిక్షణతో జీవితంలో నిలబడ్డారని, అతివాద మితవాద అవకాశవాదాలకు తావివ్వకుండా ప్రజాపంథమార్గంలో దృడంగా నిలబడిన మంచి కమ్యూనిస్టుని అయన అన్నారు. ఆయనది ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఎన్నో ఆటుపోట్ల మధ్య సిద్ధాంత వైరుద్యాల మధ్యరాటు తేలిన మనిషే అతడు. ఎన్నో నిర్బంధాలను బెదిరింపులనూ, ఎన్‌కౌంటర్లను, జెళ్లను దిక్కరించి ఉద్యమ జెండాను తమ భుజాన మోసినాడు, చంద్రశేఖర్ ఉద్యమబాట నర్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్యసాగింది. ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాడు. ఆచరణియమైనది. అను సరణియమైనది. పార్టీకి కట్టుబడి, నిబద్ధతగా పని చేయడం అమోఘమైనది. రాజకీయంగా సిద్ధాంతపరంగా సరైన ప్రజాపంధా కోసం నిలబడతీరు ఆచరణమైనది. యాభై ఏళ్ల పాటు ఎన్నో అటుపోట్లనూ, దాడులనూ, విమర్శలనూ, వేదింపులనూ ఎదుర్కొని తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్రక కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రసంగిస్తూ ప్రజల తరపున పోరాడిన చంద్రశేఖర్ ధన్యుడు ఆయన ఆశయ బాటను ఆయన మిత్రులుగా సహచరులుగా అందరూ ముందుకు తీసుకెళ్లి, మంచి సమాజాన్ని ఆశించటం నిజమైన నివాళి అని వారన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ధర్మాజీ చంద్రశేఖర్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం మాస్‌లైన్ కేంద్ర కమిటి సభ్యులు కేజి రామచందర్ కె.రంగయ్య అరుణోదయ సంస్కృతి సమైక్య నాయకురాలు విమల న్యూడెమోక్రసీ ఏపి రాష్ట్ర నాయకులు పోలారి, ధర్మాల సురేష్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు చంద్రన్న, గుమ్మడి నరసయ్య చంద్ర అరుణ ప్రభాకర్, కృష్ణ, రాష్ట్ర బాద్యులు లక్ష్మణ్, శ్రీమన్నారాయణ, గోకినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగిస్తూ నివాళులర్పించారు. ఈ సభకు జాతీయ కార్యవర్గ సభ్యురాలు కె.రమ అద్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ, అన్వేష్ గుర్రం అచ్చయ, వి.మనోహర్‌రాజు, ఆవుల వెంకటేశ్వర్లు, ముద్ద బిక్షం కల్పన, నాయని రాజు, జి.రామయ్య, సివై పుల్లయ్య, ఆవుల ఆశోక్, బందెల వెంకయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త:**
నగరంలో విడిఓస్‌కాలనీ, శ్రీకృష్ణనగర్‌రోడ్ నెం.1లో త్రైత సిద్ధాంతం ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటి సభ్యుల ఆద్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ఆదివారం జరిగింది. గురువు గుణాతీతుడు అలాగే రూపవర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు. ఇంకా గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు. అది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడుగా జన్మిస్తే ఆయనను గురవు అని అంటాము. పూర్వము గురువు గుండ్రాయిలాంటివాడు సామెతగా అనేడి వారు అది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. ఆషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోద సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక కమిటి అధ్యక్షుడు సభ్యులు నాగరాజు, సత్యం,సాంగ్యా,ఉమేష్,సంజయ్,విజయమ్మ,జయలక్ష్మి,సుజాత,మమత, అశ్విని,వినురాధ, దివ్య,భవాని,ఐశ్వర్య,అలేఖ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# రామయ్య సేవలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన సూపరింటెండెంట్‌లు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.




## వరల్డ్ కన్జర్వేషన్ డే

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ కన్జర్వేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులు, వృక్ష జంతు సంపదను సంరక్షించుకోవాలని క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాష్, సెక్రటరీ మీరా హుస్సేన్ అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో క్లబ్ ఆధ్వర్యంలో సమాజహితం కోసం ఎన్నో సామాజిక సేవా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, గాజుల పూర్ణచందర్‌రాజు, గాజుల రమేష్‌కుమార్, కౌజు చంద్రమోహన్, బేతంచెర్ల వెంకటేశ్వర్లు, చింతపల్లి శ్రీరాములు(రాంబాబు), ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, భూక్య ప్రసాద్, భూక్య తారా, జాగిరపు చంద్రశేఖర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మణుగూరు సీఐ సతీష్‌కుమార్




మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

మణుగూరు లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం అని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ట్రెనింగ్ ప్రోగ్రామ్, క్వెస్ట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మానవీయ విలువలు పెంపొందించాలన్నారు. సమాజ సేవతోపాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం ఎందరికో స్పూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్యప్రకాష్, సెక్రటరీ మీరాహుస్సేన్, చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, గాజుల పూర్ణచందర్‌రావు, గాజుల రమేష్‌కుమార్, బేతంచర్ల వెంకటేశ్వర్లు , కముజు చంద్రమోహన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, చింతపల్లి శ్రీరాములు, భూక్య ప్రసాద్, భూక్య తారా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

ఈ నెల 29న మణుగూరు మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సేవలు మరింత విస్తృతం చేయాలి

### వాసవీ క్లబ్ ఇంటర్నేషన్ డైరెక్టర్ దోసపాటి వెంకటేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :




మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం సేవలు మరింత విస్తృతం చేయాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషన్ డైరెక్టర్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో నిర్వహించిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు చేరువ అవడంతోపాటు నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. నూతన క్లబ్‌లు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు చిత్తలూరి ఉమా, వాసవీ క్లబ్ అధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్, మనోజ్, విశ్వనాథ్‌గుప్తా, శేషుబాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, కత్తి రాము, చిత్తలూరి రమేష్, శ్యాం, నాగరాజు, వసుందర తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల నుంచి తరలిస్తున్న పాతసామాగ్రి నిలిపివేత

### -సామాగ్రిని అమ్ముకోవడానికే తరలిస్తున్నారంటూ గ్రామస్తుల అడ్డగింత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పాత ఇనుము సామాగ్రిని ఒక వాహనం ద్వారా తరలిస్తుండగా స్థానికులు పాఠశాల ముందు అడ్డగించి వాహనాన్ని నిలుపుదల చేశారు. ఆశ్రమ పాఠశాలలోని పాత కుర్చీలు, బల్లలు తదితర ఇనుప సామాగ్రి, తరలించేందుకు ఎవరూ అనుమతులు ఇచ్చారంటూ నిలుపుదల చేశారు. ఆశ్రమ పాఠశాలలోని పాతసామాగ్రి ఇంకేమైనా ఉంటే స్టోర్ రూంలో వేయాలి కానీ ఇలా అక్రమంగా తరలించడం ఏమిటని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సోడి చంటి ప్రశ్నించారు. ఐటిడిఏ ఉన్నతాధికారులకు ఫోన్ చేసినా స్పందన లేదని, అక్రమంగా ఇనుప సామాగ్రిని తరలిస్తున్న సిబ్బందిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో దుమ్ముగూడెం పోలీసులు మండలంలోని ముమ్మరంగా వాహనతనిఖీలు చేపట్టారు. సీఐ అశోక్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని పెద్దబండిరేవు, పర్ణశాల, నల్లబెల్లి తదితర గ్రామాల వద్ద వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానితులను ఆపి ప్రశ్నిస్తున్నారు. జూలై 28 నుంచి ఆగష్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాల రాకపోకలపై పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని సీఐ అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## దైవాత్మక చింతనతో ప్రశాంతత

నర్సంపేట, జూలై 28, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుచుకోవాలంటే దైవాత్మక చింతనలో ప్రశాంతతో పాటు మంచి జీవన శైలి అలవరుచుతుందని ఆచార్యులు డాక్టర్ రాముబాపూజీయోగ సాధకులు మంత్రోపదేశం చేశారు. ఆదివారం శివాని క్యాంపస్(గీతాంజలి గ్లోబల్ స్కూల్)లో శ్రీ పరివార్ 21 రోజుల యోగ సాధన శిబిరంలో భాగంగా బ్రహ్మోపదేశ కార్యక్రమం జరిగింది. ఈ బ్రహ్మోపదేశ కార్యక్రమంలో సుమారుగా 45మంది యోగ సాధకులు పాల్గొన్నారు. నర్సంపేట, భూపాలపల్లి, హనుమకొండ, పాలకుర్తి నుంచి శ్రీపరివార్ యోగా ఆచార్యులు వంశీకృష్ణబాపూజీ, రాజుబాపూజీ, శంకర్ బాపూజీ, మాధవచారిబాపూజీ, ట్రైనీ బాపూజీ, నరేంద్రచారి వాలంటీర్స్ రోజా-నరేష్, భాస్కర్, నాగరాజులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట, జూలై 28, ప్రభాతవార్త




జులై 31న సోమాజిగూడ సివిల్‌సప్లై భవనంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సివిల్‌సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఆదివారం సివిల్ సప్లై హమాలీ యూనియన్ నర్సంపేట గోదాము యందు హమాలీ యూనియన్ అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు, అధికారులు కూర్చొని హమాలీ రేట్ల ఒప్పందం రెండు సంవత్సరాలకు ఒక్కసారి ఒప్పందం ప్రకారం అగ్రిమెంట్ 31 డిసెంబర్ 2023లో ముగియడంతో రాష్ట్ర కమిటీ ద్వారా కమీషనర్‌ను కలిసి కొత్త రేట్లు పెంచాలని జనవరిలో నోటీసు ఇవ్వగా ఇప్పటి వరకు నాలుగు సార్లు కలిసినా కూడా స్పందన లేకపోవడంతో జూన్ 10 2024 రోజున కమిషనర్ ఆఫీస్ యందు ధర్నా చేసి నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు రోజులలో మీకు తెలియపరుస్తామని చెప్పగా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు. అగ్రిమెంట్ అయిపోయి 7 నెలలు కావస్తున్నా ఎటువంటి జీవోలు రాకపోవడంతో సివిల్ సప్లై భవనం యందు ధర్నా చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జి.కుమార్, ఎం.మహేందర్, రాజు,రవి, మహేందర్, కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

చెన్నారావుపేట, జూలై 28, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారిని కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదిం చారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోరు వీరయ్య మనుమడు విరాట్‌మహదేవ్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం జరిగాయి. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ చిన్నారి విరాట్ మహదేవ్‌ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుండె కుమారస్వామి, మెంతుల రమేష్, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, నాని, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయుసీ మొదటి మహాసభ

## కార్మికుల నిధులు బడ్జెట్‌లో మంజూరు చేయని కేంద్రం
## నలభై నాలుగు చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లగా మారుస్తే కార్మికలోకం గళమెత్తుతుంది
## ప్రభుత్వరంగా సంస్థలను బిజేపి ప్రభుత్వం నుండి కాపాడుకుందాం

*ఆళ్ళపల్లి జులై 28 (ప్రభాతవార్త):*
మండల పరిధిలో కేంద్రం కార్మికుల నిధులను బడ్జెట్‌లో మంజూరు చేయలేదని నలభై నాలుగు చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లగా మార్చాలని కుట్రపన్నుతున్న కేంద్రంలోని మోడి ప్రభుత్వం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలో ఏఐటీయూసీ మొదటి మహసభ ఘనంగా నిర్వహించారని ఆ మహాసభలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లగా మార్చాలని కేంద్రప్రభుత్వం కుట్రచేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ అంబానీలకు ఒప్పజెప్పేందుకు కృషిచేస్తుందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికుల నిధులు మంజూరు చేయకపోవడానికి




కారణమేమిటని వారి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘీటిత రంగలో కార్మికులు 2 కోట్లమంది ఎలాంటి ప్రయోజనం లేకండా చేశారని కనీస వేతనం కూడ అందలేని పరిస్థితి ఎర్పడ్డదని వారన్నారు. సంఘటిత రంగాలలో పని చేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని కార్మికులకి ఏ కష్టం వచ్చిన ఏఐటీయూసి అండగా ఉంటుందని కార్మికులకు ఉద్యోగులకు హక్కుల కోసం స్వాతంత్రానికి ముందునుండే పోరాడుతుందని కార్మికులకు 8 గంటల పనివిదానం సంక్షేమ చట్టాలను సాదించి పెట్టింది ఏఐటీయూసి నేనని ఎన్నో పోరటాలు ప్రాణత్యాగాలతో సాదించుకున్న చట్టాలన్ని మోడి ప్రభుత్వం నిర్వీర్యం చేసి కుట్రలను పన్నుతుందని ఆరోపించారు. ఈలాంటి కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ పథకాలను పరిరక్షించుకోవాలని వారన్నారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతో పాటు సంస్కరణలు పేరతో ఉద్యోగులను కార్మికులను తొలిగించెందుకు ప్రయత్నం కుట్ర చేస్తుందని ఇలాంటి దుశ్చర్యలను కార్మిక వర్గపోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని ఆరు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రేసుఎల్లయ్య ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు యూసఫ్ రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇమ్మానుయెల్ మండల సాహకార్యదర్శి హనుమంతురావు కో ఆప్షన్ సభ్యులు రహీం అంగన్‌వాడి ఆశ మధ్యాహ్న భోజన వర్కర్లు గ్రామ పంచాయితీ ఆటో మ్యాజిక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గవాగుపై నో'వాక్'- అడ్డంగా చేపల దుకాణం

**-ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం**
**-నిత్యం ఇదే**
**తంతు..పట్టించుకునేవారెవ్వరూ..?**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు పాత వంతెనను రూ. లక్షలు వెచ్చించి మరమ్మత్తుల చేయించి మరీ వినియోగంలోకి తీసుకొచ్చారు. ప్రధాన వంతెనకు ప్రత్యామ్నాయంగా పాదచారులకు ద్విచక్రవాహనదారులకు ఉపయోగపడుతుందని అందరూ భావించారు. నిత్యం వేలాది మంది పట్టణ ప్రజలు ఈ పాతవంతెన మీదుగా రాకపోకలను సాగిస్తున్నారు..ఇంత వరకు బాగానే ఉన్నా ఆదివారం వస్తే చాలు ఈ బుగ్గవాగు వంతెన చాపల విక్రయదారులకు అడ్డాగా



మారిందనే చెప్పొచ్చు. ఏకంగా పాతవంతెనను బ్లాక్ చేసి మరీ చేపలను నిర్వఉంచే వాహనాన్ని వంతెనపై నిలిపి రోడ్డుపైనా విక్రయాలను చేపడుతున్నారు. అడిగేవారెవ్వరూ అనే ధీమానో లేక పట్టించుకునే వారెవ్వరులేరులే అనే పట్టింపులేని తనమో తెలీదు కానీ ఎంచక్కా చేపల విక్రయాలు చేపడుతూ ఇష్టానుసారంగా చేపల విక్రయాలు చేపడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నారు. గతంలో ఇదే విషయమై పలుమార్లు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం మాత్రం శూన్యమంటూ ప్రజలు వాపోతున్నారు. మరో పక్క వంతెనకు అవతలిపక్క కొత్తబస్టాండ్ వెళ్లే దారిలో రహదారి పక్కనే చేపల విక్రయాలు చేపడుతూ చేపలను నిల్వఉంచిన నీటిని రహారిపైనే పారబోయడం చేపల వ్యర్థాలతో దుర్వాసన వస్తుందనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మార్పు రాకపోవడం పట్ల అధికారుల తీరుపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతుంది. బుగ్గవాగుపై రహదారిని బ్లాక్ చేసి మరీ చేపల విక్రయాన్ని కొనసాగిస్తున్న తీరుపై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వైనంపై అధికారులు, పాలకులు పట్టించుకుంటారా లేక పర్వాలేదులే అన్నట్లుగా వదిలేస్తారో వేచి చూడాలి మరీ అంటున్నారు పురవాసులు.

# కార్పోరేట్ జీఎం జె.వి.యల్ గణపతికి ఘనంగా సన్మానం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో ఇల్లెందు ఏరియా పర్యటనకు వచ్చిన జీఎం(పర్యావరణం)కార్పోరేట్ జె.వి.యల్ గణపతిని ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ నెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న నేపథ్యంలో ఇల్లెందుకు వచ్చిన ఆయనను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో నూతన గనులకు సంబంధించి పర్యావరణ అనుమతులకోసం విశేష



కృషి చేశారన్నారు. సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకై అనేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ సందర్భంగా జీఎం (పర్యావరణ) కార్పోరేట్ జే.వి.ఎల్ గణపతి అధికారులకు పర్యావరణంపై ప్రత్యేక పవర్ పాయింట్ ద్వారా సింగరేణి సంస్థ నందు అవలంభిస్తున్న విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, జేకే ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కేవోసీ పీవో వి.శ్రీనివాస్, ఏ.జీఎం(ఐఈ) గిరిధర్, డీజీయం(పర్సనల్) జీవి మోహన్‌రావు, అధికారులు ధనుంజయ్‌రెడ్డి, చిన్నయ్య, దిలీప్, పూర్ణచందర్, మహేశ్, యూసఫ్, నాగేశ్వర్‌రావు, సతీశ్, కిషన్ పాల్గొన్నారు.

# ఇల్లెందులో అదృశ్యమై..తిరుపతిలో ప్రత్యక్షం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు పట్టణంలోని బీసీ వసతి గృహానికి చెందిన గుగులోత్ తనీశ్ అనే బాలుడు గత బుధవారం పాఠశాలకని వెళ్లి తప్పించుకుని పారిపోయాడు. విద్యార్థి అదృశ్యంపై వసతి గృహం వార్డెన్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో ఐదు రోజులుగా పోలీసులు, వార్డెన్, తల్లిదండ్రులు విద్యార్థి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం వరకు విద్యార్థి ఖమ్మంలోనే ఉన్నట్లు సమాచారం శనివారం తిరుపతికి వెళ్లగా ఆదివారం తిరుపతిలో విద్యార్థి ఆచూకీ లభ్యమైనట్లు సమాచారం దీంతో సమాచారం తెలుసుకున్న ఇల్లెందు పోలీసులు విద్యార్థిని తీసుకొచ్చేందుకు తిరుపతి వెళ్లినట్లు సమాచారం. విద్యార్థి ఆచూకీ లభ్యమైన నేపథ్యం లో వార్డెన్, పోలీసులు, తల్లి దండ్రులు ఊపిరిపీల్చుకున్నారనే చెప్పొచ్చు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గుండాల గుండె చప్పుడు లింగన్న ఆశయాలను కొనసాగిద్దాం

*ఆళ్లపల్లి జులై 28 (ప్రభాతవార్త):*
మండలపరిధిలో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపొయిన సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ లింగన్న వర్ధంతి గ్రామ గ్రామాన జరుకోవాలని రైతుకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సరేష్ పలుపునిచ్చారు. శనివారం విలేకర్ల సమావేశంలో బత్తిని సత్యం అధ్యక్షతన వారు మాట్లాడుతూ సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆదివాసి ముద్దు బిడ్డ పేదల పెన్నిది పొరాటల యోదుడు కామ్రేడ్ లింగన్న ది 31 జులై 2019లో గుండాల మండలం రోల్లగడ్డ పందిగుట్టలో బూటకపు పోలీస్ ఎన్‌కౌంటర్లో అనేక చిత్ర హింసలు పెట్టి చంపారని ఎన్నో సంవత్సరాల కాలనుండి భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఆదివాసి హక్కుల కోసం గిరిజన పేదల కోసం నిరంతరం అడివిలో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధనాలను వ్యతిరేకిస్తూ ప్రదాన పాత్ర పోషిస్తున్న లింగన్న పై విచక్షన రహితంగా కాల్పులు జరిపి పట్టుకుని చంపారని లింగన్న ఏ ఆశయాలు కోసం పోరాడిండో ఆ ఆశయాలని ముందుకు తీసుక పోవాలని లింగన్న వర్ధంతి గ్రామగ్రామాన జాపాలని వారు పిలుపునిచ్చారు.

# అదరం..బెదరం..!-ప్రధాన రహదారిపైనే పశువుల ఆవాసాలు

**-వాహనదారుల ఇక్కట్లు..అధికారులు జర పట్టించుకోరూ**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు పట్టణంలోని ప్రధాన రహదారులు పశువులకు ఆవాసాలుగా మారాయి..పట్టణంలోని ప్రధాన రహదారులపై నిత్యం పశువులు సంచరించడంతో పాటు రహదారిపైనా తిష్టవేసుకుని మరి ఉంటున్నాయి. పదుల సంఖ్యలో పశువులు రహదారులపై సంచరిస్తుండటం రాత్రి సమయంలో రహదారులనే ఆవాసాలుగా మార్చుకుని నిద్రిస్తుండటంతో రాకపోకలు సాగించే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రహారులపై సంచిస్తున్న పశువులు ఎంతకూ తొలగకపోవడంతో ఒకానొక సమయంలో అవిపక్కకు జరిగేవరకు ఆగిమరీ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక రాత్రి సమయంలో ఏకంగా రహాదారికి అడ్డంగా పడుకుంటుండటంతో వేగంగా వచ్చే వాహనదారులు ఒక్కసారిగా సడన్‌బ్రేక్‌లు వేయాల్సి వస్తుందని ఆదమరిస్తే ప్రమాదాలు తప్పవంటూ పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పుర అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ఎవాహనదారులు వాపోతున్నారు.

## ఏరియాలో 270 హెచ్‌డీఎఫ్‌సీ నూతన ఎకౌంట్‌లు

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
సింగరేణి ఇల్లెందు ఏరియాలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు సంబంధించిన నూతనంగా 270 ఎకౌంట్‌లను అందించామని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఆదివారం జేకే సివిల్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికులకు



హెచ్‌డీఎఫ్‌సీ అందిస్తున్న ప్రమాద భీమాతో పాటు ఇతర ప్రయోజనాలు చేకూరాలనే ఉద్దేశ్యంతో బ్యాంకు వారి సహకారంతో ప్రారంభిస్తున్న నూతన ఎకౌంట్‌ల వేరికలను ఆయన పరిశీలించారు. సంస్థ చైర్మెన్ బలరాం ఆదేశాలతో డైరెక్టర్(పా) సూచనల మేరకు ఇల్లెందు ఏరియాలో కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ అందించే ప్రమాదభీమాకు సంబంధించి నూతన ఎకౌంట్‌లను చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఇల్లెందు ఏరియాలో 270 నూతన ఎకౌంట్‌లను చేయించినట్లు తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, బ్యాంకు సిబ్బంది, ఉద్యోగులు సాంబయ్య, కుమార్ పాల్గొన్నారు.

# జడ్పీటిసి పదవికి వన్నెతెచ్చిన పైడి: కంచర్ల

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న జడ్పీటిసిలలో అందరికన్నా పైడి వెంకటేశ్వరరావు ఒక ప్రత్యేకతను చాటుకున్నారని, జడ్పీటిసి పదవికే దమ్మపేట మండల జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు వన్నె తెచ్చారని జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశంలో పలువురు జడ్పీటిసీ లను ఆయన సన్మానించారు. జడ్పీటిసి పదవీకాలం పూర్తయిన సందర్భంలో చివరి సమావేశానికి హాజరైన పైడి వెంకటేశ్వరరావుని దగ్గరకు హత్తుకొని చెమర్చిన కళ్ళతో చైర్మన్ పై విధంగా వ్యాఖ్యానించారు. తన పదవీ కాలం సమయంలో కేవలం జడ్పీటిసి సభ్యుడిలా కాకుండా ప్రతి ఒక్కరి కుటుంభ సభ్యుడిలా కష్ట సుఖాలలో కలిసిమెలిసి తిరిగారని గుర్తు చేశారు. మండలానికి ఎన్నో విధాలుగా సేవలు చేశారని, పైడి వెంకటేశ్వరరరావు అనే ఒక నమ్మకాన్ని ప్రతి మనిషిలో ధైర్యంగా నింపాడని కొనియాడారు. ఇప్పటికీ మండలంలో మారుమూల గ్రామాలలో సైతం ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలు కనిస్తుంటాయన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎవరొచ్చి సహాయం అడిగినా తప్పకుండా ఆధుకునేవారని జిల్లాలో ఇటువంటి జడ్పీటిసి ఉండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు. పదవీకాలం పూర్తయినప్పటికీ పైడి ప్రజలతోనే ఉండాలని, ప్రజా సమస్యలను తనదైన శైలిలో పరిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉండటం వలన ప్రస్తుత వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మంచి సత్సంబంధాలు కొనసాగించారని గుర్తు చేశారు. కల్మషం లేని వ్యక్తిగా ప్రజల మనస్సులలో సుస్థిర స్థానం పొందడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదని, అందుకు పట్టుదల, క్రమశిక్షణ, దీర్ఘకాల సమయస్ఫూర్తి తప్పకుండా ఉండాలని ,అటువంటి కోవకు చెందిన పైడి వెంకటేశ్వరరావు మరెన్నో రాజకీయ పదవులు అలంకరించి ప్రజలకు సేవలందించాలని కోరారు.

## 27నుంచి యు.జీ., పీ.జీ. కోర్సులకు ప్రవేశం

జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :



డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పలు యు.జీ., పీజీ కోర్సులలో ఈనెల 27నుంచి ఆగస్టు 18వరకు ప్రవేశం పొందవచ్చునని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.నర్సయ్య, అభ్యాసకుల అధ్యయన కేంద్రం సమన్వయకర్త అనగాని శ్రీనివాస్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. యు.జీ. కోర్సులలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు జనగామ జిల్లాకేంద్రంలో గల అభ్యాసకుల విద్యాకేంద్రమైన ఏబీవీ ప్రభుత్వ కళాశాలలో సంప్రదించాలన్నారు. లేదా ఆన్‌లైనన ద్వారా ప్రవేశం పొందాలనుకునేవారు వెబ్‌సైట్ ద్వారా ప్రవేశం పొందవచ్చునని తెలిపారు. యుజీ కోర్సులలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో ఏవేని మూడు సబ్జెక్టులను ఎంపికచేసుకోవచ్చునని, ఇంటర్/డిప్లమా/ ఓపెన్ ఇంటర్/ ఐటీఐ ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. అలాగే యు.జీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈనెల 18వరకు ట్యూషన్ ఫీజును తప్పనిసరిగా చెల్లించాలని, మరిన్ని వివరాలకు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అధ్యయన కేంద్రాన్ని నేరుగా గానీ లేదా 7382929687నంబర్‌ను గానీ సంప్రదించగలరని తెలియచేశారు.

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కుమార్‌గౌడ్




రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఆదివారం కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులంతా కలిసి కబడ్డీ అసోసియేషన్ జిల్లా కమిటీ చైర్మన్‌గా పోగుల సారంగపాణిని ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎర్రోల్లకుమార్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పి.మల్లారెడ్డి, యు.రాజ్‌కుమార్, కె.మోహన్‌రావు, ఎన్.రాజన్న యాదవ్, పి.ఆంజనేయులు, కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు యాదవ్, ఎ.కుమార్, పి.మౌనిక, ఎం.సందీప్, ఓ.సురేష్‌లను ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా ఈ.ఉప్పలయ్య, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా కె.శ్రీకాంత్‌గౌడ్, బి.శ్రీకాంత్, ఎండి.అస్లాంపాషా, ఎం.చందు, టి.మహేష్, ఎన్.సురేందర్, టి.రమేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

## ప్రతిభతో ఇన్నోవేటర్స్‌గా రాణించాలి

**-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :



ప్రతిభతోనే ఇన్నోవేటర్స్‌గా రాణించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ కళ్యాణి ఆధ్వర్యంలో ఆదివారం ఇన్నోవేటర్ ప్రచార పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జిల్లాలో చేపడుతున్న ప్రచార కలాపాలను అడిగి తెలుసుకున్నారు. చదువుతో ఎటువంటి సంబంధం లేకుండా తెలివితేటలు ప్రాతిపదికగా సృజనాత్మకతతో కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ఇన్నోవేటర్ ఆవిష్కృతులుగా పేరొందాలని, జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఎమ్మెల్యే ఈసందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం



పాలకుర్తి, జూలై 28 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అంతర్గత విషయాలపై, పార్లమెంట్ ఎలక్షన్‌లో మండలంలో గ్రామాలలో వచ్చిన ఓట్ల శాతంపై విశ్లేషణ చేయడం, పార్టీ ముందున్న స్థానిక ఎలక్షన్‌లో గెలుపుపై సమీక్ష, కాంగ్రెస్ వైఫలానయలపై గ్రామాలలో అనుసరించే విధివిధానాలపై చర్చించారు. సమావేశంలో కిసాన్‌సెల్ నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, జిల్లా బీజెవైఎం కార్యదర్శి రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, కమ్మగాని నాగేష్, ఈర్ల రాజు, కాసోజు సమ్మయ్యచారి, ప్రధాన కార్యదర్శులు ఘన రాజు, పిట్టల సైదులు, గుగ్గిలో ముఖద్దం, గుగ్గిల సురేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు అమరేందర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, ధరావత్‌రాజునాయక్, నాయకులు బత్తుజు శ్రవణ్, కనకరాజు, రామ్, సోషల్‌మీడియా కన్వీనర్ ప్రవీణ్ పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూలై 28 ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యం నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన ఎల్‌ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన గోలిశెట్టి కొర్రాజులు చేతులకు ఇన్ఫెక్షన్ సోకడంతో అత్యవసర చికిత్స కోసం ఎమ్మెల్యే జారె నిమ్స్ వైద్యశాలకు పంపించారు. అయితే వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న జారె ఉచిత ట్రీట్‌మెంట్ కోసం సెక్రటరియేట్‌కు వెళ్ళి ప్రభుత్వం నుండి రూ.1.20లక్షల ఓల్‌ఓసి చెక్కును మంజూరి చేపించారు. ఈ మేరకు సదరు చెక్కును హైదరాబాద్‌లోని నూతన ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బాధిత కుటుంబానికి జరె ఆదినారాయణ చెక్కు అందజేశారు.

## జర్నలిస్టుల సమస్యలపై చట్టసభలలో ప్రస్తావించడం శుభపరిణామం

దమ్మపేట రూరల్ ,జూలై 28 ప్రభాతవార్త :

నిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి మద్య వారధిలా పనిచేస్తూ, సమాజ శ్రేయస్సుకోసం నిష్కల్మషంగా జర్నలిజం వీత్తి చేస్తున్న జర్నలిస్టుల గురించి చట్ట సభలలో మాట్లాడటం పట్ల దమ్మపేట జర్నలిస్టుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. మండల స్థాయిలో పనిచేసే విలేకరులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారని, వారికి కనీస గుర్తింపు, భీమా సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం శుభపరిణామం అన్నారు. కొంతమందికి ప్రభుత్వం ద్వారా అందించే కనీస ఎక్రిడేషన్ సౌకర్యం కూడా లేదన్నారు. వేతనం , కనీస గృహ సౌకర్యం,మెడికల్ సౌకర్యం,లేని జీవితాలు అనుభవిస్తున్నారని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రస్తావించడం పట్ల గంగాధర శ్రీనివాసరావు, ఉమాకాంత్, తంబళ్ళ రవికుమార్, ఆనంద్, వినోద్, గోపాల్, పాషా, హర్షం వ్యక్తం చేశారు.

## ఏజెన్సీలో బోనాల సందడి



దమ్మపేట రూరల్ ,జూలై 28 ప్రభాతవార్త :

స్థానిక మండల పరిదిలోని అంకంపాలెం గ్రామంలో గిరిజన మహిళలు ఆదివారం భోణాలు సమర్పించారు.అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారికి తలపై భోణాలు పెట్టుకొని గ్రామంలో ఊరేగింపుగా భయలుదేరి ముత్యాలమ్మ తల్లికి భోణాలు అందించారు. పట్టణాలలో సాధారణంగా జరుపుకునే పండుగను ఏజెన్సీ గ్రామాలలో జరుపుకోవడం కూడా సంతోషకరమని స్థానికులు భావించి, గిరిజనులు పంటల సమయంలో సమృద్దిగా వర్షాలు పడాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామ రైతులు సుభిక్షంగా ఉండాలనే కోరికలతో భోణాలు సమసర్పించినట్లు భక్తులు తెలిపారు. కార్యక్రమంలో తాటి రాము, రామచంద్రరరావు,వాడే భద్రం,బాబూరావు,పద్దం వెంకట్, చిన్న రాజులు,రాములమ్మ, సుశీల,కుమారి, లక్ష్మీ, చంద్రమ్మ, జయ,సీత తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ సృజన్ కౌన్సెలింగ్

దేవరుప్పుల, జూలై 28 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లను ఎస్ఐ సృజన్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు శ్యామ్, యాకూబ్, యాకేష్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# సమష్టి నిర్ణయం కనుగుణంగా గుడి లెక్కలు తెలపండి

*కారేపలి, జూలై 28, ప్రభాతవార్త :*

పెద్దమ్మతల్లి ఆలయానికి సంబంధించి ఆదాయ వ్యయాల వివరాలను తెలపాలని మాజీ సర్పంచ్ మండేపూడి రాణి, శ్రీనివాసరావు దంపతులకు తెలిపినా... ఇంతవరకు ఏలాంటి స్పందన రాలేదని పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి పెద్దమ్మతల్లి దేవాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... పెద్దమ్మతల్లి ఆలయానికి 100సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఆలయానికి సంబంధించి గ్రామ పంచాయితీలో నమోదు చేయబడిందన్నారు. నూతనంగా ఆలయ నిర్మాణ బాధ్యతలను 2017వ సంవత్సరంలో సింగరేణి సర్పంచ్‌గా ఉన్న మండెపూడి రాణికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గుడి నిర్మాణానికి అన్ని వార్గల దాతల సహాకారంతో నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. వితరణ రూపంలో అమ్మవారికి అందజేసిన



కానుకలు, వస్తువులు, నగదు రూపంలో భారీగా పైకం వచ్చిందన్నారు. కొందరు దాతలు అందజేసిన నగదు సైతం వివరాలు తెలపాల్సి ఉందన్నారు. ఇటీవ జరిగిన పరిణామాల దృష్ట్యా ఆలయ నిర్వహణ బాధ్యతలు 25కులాలకు సంబంధించి నేతల సమక్షంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆలయ నిర్వహణ బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. నెల రోజుల క్రితం గుడికి సంబందించిన అమ్మవారికి వచ్చిన వస్తువులను నగదు వివరాలు తెలపాలని స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదని తెలిపారు. ఈ విషయమై తాము చేసిన ఫిర్యాదు మేరకు పెద్దమ్మతల్లి ఆలయానికి సంబంధించి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక రాంబాబు, తురక సాంబయ్య, చొంతల సంపత్‌కుమార్, తురక రవి, హక్కుల నాగరాజు, వెంకటేశ్వరరావు, చింతల కృష్ణ, తురక కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి హాస్పిటల్‌లో ఘనంగా కాపా జన్మదిన వేడుకలు

## రూ.3లక్షలతో పలు సేవా కార్యక్రమాలు

*వైరా,జులై28,ప్రభాతవార్త:*

వైరాలోని స్థానిక లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌లను కాపా గోపాలరావు వైరా లయన్స్‌క్లబ్,గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులతో కలిసి కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రేట్ విజ్ క్లబ్ అధ్యక్షులు తోటకర శ్రీకాంత్, లయన్స్‌క్లబ్ సభ్యుల మధ్య నిరుపేద విద్యార్థులకు రాయితీతో రెండు లాప్టాప్‌లు, నిరుపేదలకు నిత్యవసర వస్తువులు, కిట్లు పది మంది నిరుపేద కూరగాయల వ్యాపారులకు పది తోపుడు బండ్లను పంపిణీ చేశారు. 15మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు సాయం చేసినప్పుడే మానవజన్మకు సార్ధకతని పేదలు ఆదుకునేందుకు ధాతలు ముందుకు రావాలని



అన్నారు. సమాజంలో మనతో పాటు ఇతర వర్గాల ప్రజల కూడా సుఖసంతోషాలతో ఉండాలని, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందించినప్పుడే మానవజన్మకు సార్ధకత ఉంటుందని అన్నారు. అనాధలకు సాయం చేయాలనుకుంటే సహృదయంతో ముందుకు రావాలని ఆయన కోరారు. పుట్టినరోజు సందర్భంగా రూ.3లక్షలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైరా లయన్స్‌క్లబ్‌లను మురళీకృష్ణ అభినందించారు. వైరాలోని రెండు లయన్స్‌క్లబ్‌లు కూడా సేవా మార్గంలో నడుస్తూ ప్రజల ఆదరణ పొందుతూన్నయని అన్నారు. వైరా కంటి హాస్పిటల్ ద్వారా కొన్ని లక్షల రూపాయలతో ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో చెట్లను మురళీకృష్ణ నాటారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ కోశాధికారులు అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, ఉయ్యూరు రామకృష్ణ, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్‌లు వుంద్రు వరలక్ష్మి, పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, రీజియన్ సెక్రటరీ పాయల్ నాగేశ్వరరావు, వైరా మున్సిపాల్ చైర్మన్



సూతకాని జైపాల్, పిఆర్‌వో ఏపూరి రాజారావు, క్లబ్‌ల సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, మచ్చా రామారావు, మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, వీరారెడ్డి, చింతోజు నాగేశ్వరరావు, సీత, హనుమాయమ్మ, నూకల ప్రసాద్‌రావు, నూకల శ్రీనివాసరావు, షేక్ లాల్‌మహ్మద్, పిచ్చిరెడ్డి, గజ్జల కృష్ణమూర్తి, గంగవరపు కిషన్‌రాయి, కొల్లా రాంబాబు, యనమద్ది శ్రీనివాసరావు, మరికంటి శివ,కొమ్మినేని అశోక్, వుంద్రు అజయ్, జస్వంత్, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళు పంపే లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు....

*కారేపలి, జూలై 28, ప్రభాతవార్త :*

సైబర్ నేరగాళ్ళు వాట్షప్ గ్రూపులలో పంపే లింకులను ఎట్టి పరిస్దితులలోను క్లిక్ చేసి మోసపోవద్దని ఎస్ఐ ఎన్ రాజారామ్ సూచించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ.... ఎస్‌బిఐ పేరుతో, రైతురుణాల మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్ళు ఇదే అదునుగా భావించి పలు రకాల పేక్ మేసేజ్ లింకులను పంపుతున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ పేక్ మెసేజ్‌లు చూసి తమకు డబ్బులు వస్తాయని అత్యాశకు పోయి ఆ లింకులపై తెలియక క్లిక్ చేస్తే, వెంటనే క్లిక్ చేయవద్దని కోరారు. అదే విధంగా కొందరి నెంబర్లను సైబర్ నేరగాళ్ళు హ్యాక్ చేస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి సందర్బాలలో హ్యాకకు గురైనవారు, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అంతే గాక ఆ నెంబర్ వాడకుండా బ్లాక్‌లో పెట్టించి, ఇంకో సిమ్ తీసుకొని వేరే నెంబర్ వాడాలన్నారు. గ్రూపు అడ్మిన్‌లు కూడా ఈ పేక్ మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తలు వహించాలని, అలాంటి పేక్ మెసేజ్ పంపే వారి నెంబర్లను డిలీట్ చేయాలన్నారు. గ్రూపు సభ్యులను సైబర్ నేరస్తులు, నేరాల పట్ల అవగాహన కలిగించాలన్నారు. గ్రూపులో సభ్యులకు ఏమైఆన మెసేజ్‌ల పట్ల నష్టం జరిగితే , ఆ గ్రూపు అడ్మిన్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకే గ్రూప్ అడ్మిన్‌లు ఈ విషయమై చాలా జాగ్రత్తగా ఉండాలని మితవు పలికారు.

## ఖమ్మం జిల్లాస్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు పొందిన విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు

## ఉత్తమ టీచర్లు ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మి





*వైరా,జులై28,ప్రభాతవార్త:*

వైరాలోని విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శేషకుమార్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార సభలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మిలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం జయప్రకాష్, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యారంగంలో పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడుతున్న ప్రైవేటు టీచర్లకి కృతజ్ఞతలు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## .కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎర్రమ్మతల్లికి బోనాలు



*కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త :*

సింగరేని మండల పరిధిలో గల కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం బోనాల పండుగ వేడుకకను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అమ్మవారికి ఇంటి వద్ద వివిధ రకాల నైవేథ్యాలు తయారు చేశారు. డప్పు, వాయిద్యాల నడుమ కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలు ఎత్తుకొని గ్రామ నడిబొడ్డులో గల ఎర్రమ్మ



తల్లి దేవాలయం వద్దకు చేరకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు సిద్దంశెట్టి చిన్ననాగయ్య (ట్రాక్టర్ మెకానిక్) ఎర్రమ్మ తల్లి దేవాలయానికి మైకుసెట్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హాఫ్ మారథాన్‌లో కారేపల్లి కానిస్టేబుల్స్ ప్రతిభ

*కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన హాఫ్ మారథాన్ 21.1కిలోమీటర్ల పరుగు పందెంలో కారేపల్లి కానిస్టేబుల్స్ ప్రతిభ కనబరిచారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ వెంకన్న, సీతారాములు, రమేష్‌లు పగురు పందాన్ని నిర్ణీత సమయంలో విజయ ్వవంతంగా పూర్తి చేశారు. మారథాన్ నిర్వాహకులు వీరికి మెడల్స్ బహుకరించారు. పరుగు పంధాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కానిస్టేబుల్స్ వెంకన్న, సీతారాములు, రమేష్‌లను సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్ఐ ఎన్ రాజారాం, స్టేషన్ సిబ్బందితో సహా మండలానికి చెందిన పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన ఇమ్మడి

*కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త :*

మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సీపీఐ మండల కార్యదర్శి బోల్ల రామస్వామి, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సీపీఐ మండల కార్యదర్శి బోల్ల రామస్వామిలు ఆదివారం కొత్తగూడెం ఎమ్మెల్యేని సాంబశివరావును కలిశారు. సింగరేణి మండలానికి సంబంధించి పోడు భూముల సమస్యలపై తమ వంతు ప్రయత్నం చేయాలని ఇమ్మడి కోరారు. ఈ కార్యక్రమంలో కారేపల్లికి చెందిన భవనాసి గణేషన తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలి



పెనుబల్లి, జులై 28, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో సంస్థాగతంగా బిజెపి పార్టీని బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఆదివారం బొర్రా నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నంబూరి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం కావాలని కార్యకర్తలను కోరారు. ప్రజా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి భవాని శంకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పేర్ల మహేష్, వెంకటస్వామి, సత్యనారాయణరెడ్డి, గాయం నాగరాజు, వాసం వంశీకృష్ణ, తేజావత్ కృష్ణ, కేలోత్ రమేష్, వేముల రామకృష్ణ, కారుమంచి రమేష్, జుజ్జూరపు కృష్ణ, రాంబాబుతో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరులో మెగా వైద్య శిబిరం





వేంసూరు, జులై 28, ప్రభాతవార్త:

వేంసూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్యశిబిరానికి జనరల్ మెడిసిన్ న్యూరో, కార్డియాలజి, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్, వైద్య విభాగాల బృందం పాల్గొని వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చినటువంటి దాదాపు 355 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, సెకండ్ ఈసిహెచ్ఓ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని వేంసూరు మండల, గ్రామాల పలువురు పెద్దలు ఫజీరుద్దీన్, ముత్తారెడ్డి, చెన్నారెడ్డిలు సందర్శించి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య బృందం మరియు హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమిరెడ్డి బాబురెడ్డి, రవి రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, అనిల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన మంత్రి పొంగులేటి



సత్తుపల్లి, జులై 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డిలను స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ల సూచనల మేరకు నూతనంగా ప్రభుత్వం నియమించడం జరిగింది. ఆదివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డిలను ఘనంగా సన్మానించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎల్ల వేళలా రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సహాయ, సహకారాలు అందిస్తూ ప్రభుత్వం కట్టబెట్టిన పదవికి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. వీరితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లను మంత్రి సన్మానించారు.

## గుండెపోటుతో అంగన్‌వాడీ ఆయా మృతి

కల్లూరు, జులై 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా దయమ్మ (59) గుండెపోటుతో మృతిచెందారు. ఆమె మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ అంగన్‌వాడీ సిడిపిఒ, సూపర్‌వైజర్లు, టీచర్లు, గ్రామస్థులు, బంధుమిత్రులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దయమ్మకు ముగ్గురు సంతానం.

## జిల్లా వ్యవసాయ అధికారిని సన్మానించిన రైతులు



కల్లూరు, జులై 28, ప్రభాతవార్త

రైతు ఋణమాఫీ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర రోడ్డులో గల రైతులు ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మలకు



శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రూప, ఎఈఓ దీపిక రైతుల వద్దకు వచ్చి రైతు ఋణమాఫీపై సమీక్షించి ఎవరెవరికి ఋణమాఫీ అయింది.. ఎంత ఋణమాఫీ అయింది.. తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం లాభసాటిగా సులువుగా ఎలా చేయాలో కొన్ని సలహాలు ఇస్తూ రైతులను కలుసుకొని మాట్లాడారు. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ఋణమాఫీ చేసిన సందర్భంగా రైతులందరూ సంతోషంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకం సాధించిన సింధు ప్రియ




తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

గోవాలో జరిగిన 18వ జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ గేమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మండల పరిధిలోని రంగం బంజర గ్రామానికి చెందిన ధర్మసోత్ సింధు ప్రియ బంగారు పతకం సాధించింది. ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జాతీయ స్థాయిలో 400 మీటర్ల పరుగు పందెంప పోటీల్లో బంగారు పతకం సాధించింది. త్వరలో ఇంటర్నేషనల్ యూత్‌గేమ్ ఛాంపియన్‌షిప్, నేపాల్‌లో బొకారా పట్టణంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 6 వరకు నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ ఫెడరేషనల్ ఇండియా తరఫున సింధు ప్రియ పాల్గొననుంది. ఈ సందర్భంగా పలువురు సింధు ప్రియ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సింధు ప్రియ తల్లాడను ప్రతిష్ఠన జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయం.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## జక్కంపూడి చిత్రపటానికి తుమ్మల తనయుడి యుగంధర్ నివాళి



తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం బిల్లుపాడులో అనారోగ్యంతో మృతిచెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు జక్కంపూడి కృష్ణమూర్తి చిత్రపటానికి మంత్రి తనయుడు యుగంధర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిహేను రోజుల వ్యవధిలో రెండు సార్లు బిల్లుపాడు రావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రితో కృష్ణమూర్తికున్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మీ కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, రాము, జక్కంపూడి చంద్రశేఖర్, సంక్రాంతి భాస్కరరావు, సామినేని రమేష్ తదితరులున్నారు.

## తల్లాడలో వరి నాట్లు ముమ్మరం



తల్లాడ, జులై 28, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలో గల చెరువుల్లోకి నీళ్ళు పుష్కలంగా చేరడంతో ఆయకట్టు పరిధిలోని పొలాల్లో వరి నాట్లు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా రైతులు పొలాల్లో దమ్ముచేసి, వరి నాట్లపై దృష్టి సారించడంతో చెరువు క్రింద ఉన్న ఆయకట్టు భూముల్లో వరి నాట్లు 50 శాతంకు పైగా వేశారు. గుంటు చెరువు క్రింద ఉన్న పొలాల్లో నాట్లు వేసే కార్యక్రమాన్ని వేగం చేయడంతో కూలీలకు ఉపాధి దొరికినట్లయింది.

## చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



కల్లూరు, జులై 28, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో గల ఎన్‌ఎస్‌పి రోడ్డులో ఆదివారం జరిగిన అచ్చన ముత్తేశ్వరరావు, రేణుక ల మేనకోడలు గుడే చరణి భానుజ పుష్పాలంకరణ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, ఎన్‌ఎస్‌పి రోడ్డు కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### -మండల జిపి వర్కర్స్ సంఘం అధ్యక్షుడు షేక్.రహమతుల్లా డిమాండ్

*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని నేలకొండపల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు షేక్.రహమతుల్లా డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ నందు నేలకొండపల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ సంఘం సమావేశం సంఘం ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో షేక్.రహమతుల్లా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ అందరూ గ్రామ పంచాయతీల ద్వారా ఇన్స్ రెన్స్ చేయించుకోవాలని ఆయన చెప్పారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా ప్రభలనున్న సీజనల్ వైరల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ వర్కర్స్ అందరూ మాస్కులు, గ్లౌజ్‌లు ధరించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ నెల 30వ తేదీన గ్రామ పంచాయతీ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ వర్కర్స్ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ సంఘం నాయకులు బచ్చలకూరి ఉపేందర్, జిల్లపల్లి వీరబాబు, పొట్టపింజర బాబు, బుచ్చిరాములు, నగేష్, కొలికపొంగు వీరబాబు, తోళ్ళ వీరబాబు, షేక్.మస్తాన్, షేక్.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో రైతులు మురుగునీటిని తొలగించాలి

### పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులను వాడవద్దు.... ఏవో బి.తారాదేవి

*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి ఆదివారం రైతులకు వివరించారు.ప్రస్తుతం పత్తి పెరుగుదల దశలో ఉందని వర్షాలు కురిసిన ప్రాంతాలలో పంట నుండి పత్తిలో మురుగు నీటిని తీసివేయాలని, పత్తిలో నీటిని బయటకు పంపిన తర్వాత పసుపు రంగుగా మారిన పంటను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మొక్క వయస్సును బట్టి 5-10గ్రాముల పోటాషియం నైట్రేట్ (13-0-45)లేదా 19-19-19 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పత్తిలో ఎకరాకు 20-25కిలోలు యూరియా,పోటాష్ 10 కిలోలు ఎరువులను మొక్కకు 5-6సెం.మీ దూరంలో గుంతలు తీసి వేయాలని, అధిక తేమ వల్ల నల్ల నేలల్లో పత్తి మొక్కలకు వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది.దాని నివారణకు 3గ్రాములు కాఫర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1గ్రాం కార్బెండజిమ్ లీటరు నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నెలపై పోయాలని పత్తి పంట విత్తిన 20 నుండి 25రోజులలో వచ్చే గడి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి క్విజాలో ఫాప్ ఈతైల్ 2మి.లీ+ పైరిదయో బ్యాక్ సోడియం 1.25మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, కలుపు మందులతో పాటుగా పత్తిలో సమయానుకూలంగా ప్రతి 15రోజులకు ఒకసారి గొర్రు గుంటకలతో 60 నుంచి 70రోజుల వరకు పలు ధపాలుగా అంతర కృషి చేసినట్లయితే కలుపు నివారణతో పాటు పైరు పెరుగుదల బాగా ఉండి భూమిలో ఎక్కువ తేమ నిల్వ ఉండి తద్వారా అధిక దిగుబడులు పొందటానికి దోహదపడుతుందన్నారు.పత్తి పంటలో ఎరువుల యాజమాన్యం కొరకు పత్తి విత్తిన 20,40,60,80 రోజులలో 25కిలోలు యూరియా 10 మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువులను 4సార్లు మొక్కలకు అందించాలని, పై పాటుగా డీఏపీ లేదా కాంప్లెక్స్ ఎరువులను వాడరాదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి.మహేష్, రైతులు బోడ రాజేష్, జర్పుల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో స్ధానిక ఎన్నికల జోష్


*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో స్ధానిక సంస్ధల ఎన్నికల సందడి మొదలైంది.సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో ఆశావహుల్లో జోష్ పెరిగింది.సర్పంచుల పదవీకాలం పూర్తి అయ్యి 6నెలలు అవుతుండగా ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం వచ్చే నెల 6న ముగియనున్న విషయం తెలిసిందే.పంచాయితీ ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని, ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్దం చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలిచ్చారు.తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది.

## రాఘవకు నివాళులర్పించిన నాయకులు

*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కామేపల్లిలో ప్రైవేట్ ఎలక్ట్రీషన్ మోసం రాఘవ ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, షేక్



ఫత్తే మహమ్మద్, రాయల లక్ష్మయ్య, రాయల ఉపేందర్‌రావు, అంబడిపూడి సత్యం, కేశగాని శ్రీనివాస్‌గౌడ్, తంగెళ్ళపల్లి తిరపతయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాఘవ మృతి తీరనిలోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బీజేపీ గిరిజన రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, భాగం వెంకయ్య, బైరోజు శ్రీనివాసరచారి తదితరులు కూడా రాఘవ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.రాఘవ మాతృమూర్తి రోషమ్మ, సోదరుడు మోసం యుగంధర్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## రైతు భీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలి...

*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని అర్హులైన రైతులు రైతు భీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి ఆదివారం కోరారు.28 జూన్ 2024 నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుబుక్ కలిగి వయస్సు 18 నుంచి 59 ( 14/8/1965 నుండి 14/8/2006 మధ్య జన్మించిన వారై ఉండాలి.) సంవత్సరాల వయస్సు కలిగిన రైతులందరూ రైతు భీమా పథకం కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి ధరఖాస్తు అందజేయాలని కోరారు.గతంలో రైతు భీమా చేయించుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు ఆధార్ లో లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం ఈ నెల 30 చివరి తేదీ అన్నారు.5/8/2023 రైతు భీమా పథకం కొరకు ధరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ అని రైతులు ఈ విషయాన్ని గమనించి కొత్తగా జూన్ 28/2024 నాటికి కామేపల్లి మండలంలో 256 మంది కొత్తగా పట్టా పాస్‌బుక్స్ వచ్చిన రైతులందరూ తమ వ్యవసాయ విస్తరణాధికారి కలిసి భీమా పథకం కొరకు ధరఖాస్తు అందజేయాలని కోరారు.దరఖాస్తు పత్రంకు రైతు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డులో 18సంవత్సరాలు నుంచి 59సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు బానోత్ శ్రీకన్య, బానోత్ మహేష్, బానోత్ జగదీశ్వర్, ఎస్‌కె మున్ని, కిన్నెర ప్రతిభ, గుగులోత్ ఉష, జోగ్గూడెం పంచాయితీ సెక్రటరీ రమేష్,బి.రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తీజ్ నిర్వహణపై సమావేశం

*కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో తీజ్ నిర్వహణపై సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న సమావేశంలో అన్ని కుల సంఘ నాయకులు,ఉద్యోగ సంఘ నాయకులు, విద్యార్ధి సంఘ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ధరావత్ రాందాస్ నాయక్, బానోత్ శ్రీ కాంత్ నాయక్ ఆదివారం కోరారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## స్ధానిక సంస్ధల ఎన్నికలకు సిద్ధం కావాలి



*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

రాబోయే స్ధానిక సంస్ధల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు జరిగిన బిజేపి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజేపి శ్రేణులు పని చేయాలని ఆయన చెప్పారు. ప్రజల అభిమానం పొందే విధంగా బిజేపి శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. గ్రామాలలో బిజేపి పార్టీని బలోపేతం చేసే విధంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కొత్తకొతూ _రు గ్రామ బిజేపిశాఖ అధ్యక్షుడు తోగాటి నాగాచారీ, నాయకులు మూడు రమేష్, జడ కోటేశ్వరరావు, కందరబోయిన గోపి, గొనుగుంట్ల వీరయ్య, పిట్టల సూరిబాబు, పోనుకోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబును సన్మానించిన మంత్రి పొంగులేటి



*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

ఆర్‌కే కళా,సంస్కృతిక ఫౌండేషన్ వారు గురుపూజోత్సవం సందర్భంగా అనాసాగరం గ్రామంకు చెందిన కవి, రచయిన చిలకబత్తిన వీరబాబుకు మహాత్మాగాంధీ సేవా అవార్డు పురస్కారాన్ని అందచేసారు. మహాత్మాగాంధీ సేవా అవార్డు పురస్కారాన్ని పొందిన కవి, రచయిత చిలకబత్తిన వీరబాబును ఆదివారం కూసుమంచి నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాలువా కప్పి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, మామిడి వెంకన్న, వడ్డే జగన్, రామచంద్రాపురం గ్రామ మాజీ సర్పంచ్ కే.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జిడి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గెల్లా

*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా



నేలకొండపల్లి గ్రామంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు గెల్లా జగన్‌మోహన్‌రావును ఎన్నుకున్నట్లు ఆసంఘం ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గెల్లా జగన్‌మోహన్‌రావు ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్ధల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

## ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు మంత్రి తుమ్మల ఆదేశాలు

## ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ సమస్యలపై మంత్రి తుమ్మల సమీక్ష



**ఖమ్మం, జులై 28, ప్రభాతవార్త:** జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్, నగర కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్నచోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్‌లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నాయని, మున్సిపల్ కమీషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మంనగరంలో వరద నీరు ఎక్కడ నిల్వకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగపర్చాలని సూచించారు. సారధినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు. గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మంలో కనపడకుండా చేయాలన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలని, మెయిన్‌రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్‌లో ఆహ్లాదం కోసం ఏయే శఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారుచేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# గోదావరి వరద నీరు.. రైతన్నకు కన్నీరు

## -నిండా మునిగిన రైతన్న

## -ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



ఎడతెరిపి లేని వర్షాలు, పంట పొలాలను ముంచిన గోదావరి రైతన్నకు కన్నీళ్ళను మిగిల్చింది. ఒకరికి వర్షం వినోదం .. మరోకరికి ఆనందం .. ముంపు ప్రాంత ప్రజలకు, రైతులకు తీర్చలేని బాధగా మిగిలిపోతుంది. ప్రతి ఏటా గోదావరి వరదలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో రైతు నతలో తాను ఆ నష్టాన్ని బరించి, చిగురించే ఆశతో మళ్లీ పంట పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారు. మండల పరిధిలోని బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, సారపాక, ఇరవెండి, మోతె పట్టీనగర్, దోమలవాగు తదితర ప్రాంతాల్లో రైతులు పత్తి, వరి సాగు చేస్తున్నారు. వరుసగా రెండోసారి గోదావరి వరద రావడంతో రైతులు విత్తనాలకు సగం పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పత్తి విత్తనాలు ఇప్పటికే మూడుసార్లు వేశామని, అవి చెట్టుగా ఉప్పదాల్చే సమయానికి లేదా వరద పండడంతో పత్తి చెట్టు మాడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం వరి పంట సుమారు 246 ఎకరాలు, పత్తి పంట సుమారు 320 ఎకరాల వరకు నీటి మునకతో దెబ్బతిన్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు.




# కన్నులపండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# వరదలు పూర్తి స్థాయిలో తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండండి



## -అధికారులు విధుల్లో అలసత్వం వహించవద్దు

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలోని గోదావరి వరద క్రమంగా తగ్గుతున్నందున వరద ముంపుకు గురయ్యే కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కాలనీ ప్రజలను వరద పూర్తిస్థాయిలో తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని వరద ముంపుకు గురైన కొత్త కాలనీ, విస్తా కాంప్లెక్స్‌లోని స్లూయిస్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. స్లూయిస్ పాయింట్ నుంచి గోదావరిలోకి వరద నీరు పోయే మార్గాన్ని ఆయన పరిశీలించారు. అలాగే కొత్త కాలనీ వద్ద దగ్గర ఉన్న బురద నీటిని గోదావరిలోకి వదిలే ప్రక్రియను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ .. గోదావరి వరదలు క్రమక్రమంగా తగ్గుతూ వస్తుందని, కానీ వరద అనేది ఎప్పుడు వస్తుందో, తగ్గుతుందో చెప్పలేమని, వరద పూర్తిస్థాయిలో తగ్గేవరకు సీడబ్ల్యూసీ అధికారులు ఎప్పటికప్పుడు స్లూయిస్ పాయింట్ దగ్గర మోటార్లు ద్వారా వరద నీటిని గోదావరిలోకి వదులుతూ ఉండాలని అన్నారు. సిబ్బంది 24 గంటలు గోదావరి వరద ప్రవాహాన్ని కనిపెడుతూ ఉండాలని అన్నారు. వరద తగుముఖం పడుతుందని ప్రజలు గోదవరి కరకట్టల వైపు వస్తూ ఉంటారని, వారిని రాకుండా చూడాలని, కొందరు సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి సరదా కొరకు గోదావరి పరిసరాలకు వస్తుంటారని, వారిని రాకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి నివారించాలన్నారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, అత్యుత్సాహం ప్రదర్శించి ప్రమాదాల భారిన పడకూడదని జిల్లా యంత్రాంగం ఆదేశాలు పాటించి ప్రజలు ఎవరు గోదావరి కరకట్ట వైపు రాకూడదని అన్నారు. ప్రస్తుతం గోదావరి గంటగంటకు తగ్గుతూ వస్తుందని వరద ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో వరదలు తగ్గేవరకు వారికి అప్పగించిన పనులను జాగ్రత్తగా నిర్వహించాల ని అన్నారు. నన్నపనేని మోహన్ పాఠశాలలో ఉంటున్న వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, గోదావరి పూర్తిస్థాయిలో తగ్గిన తరువాత ఆ కాలనీలో ప్రజలు కాలనీలోని పరిసరాలను శుభ్రం చేసిన తరువాతనే వెళ్లాలని, అందుకు అధికారులు పునరావాస కేంద్రంలోని ప్రజలను ఇండ్లకు వెళ్లకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అంకిత్, సీడబ్ల్యూసీ డీఈ మస్తాన్‌రావు, ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శాంతించిన గోదారమ్మ

## -పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి వరద నీటిమట్టం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





గోదావరమ్మ శాంతించి తగ్గుముఖం పట్టడంతో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిమట్టం ఆదివారం క్రమేపీ తగ్గుతుంది. ఆదివారం ఉదయం ఉగ్రరూపం దాల్చిన గోదావరి ఎగువన వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ తగ్గుతుంది. దీంతో మండలంలోని పలు ప్రధాన రహదారులపైకి చేరిన గోదావరి వరద క్రమేపీ తగ్గడంతో ఆయా రహదారులపై రాకపోకలు పునరుద్ధరణ అయ్యాయి. మం డల పరిధిలోని పర్ణశాల, బుర్రవేముల, తూరుబాక గ్రామాలలోని ప్రధాన రహదారిపైకి గత రెండు రోజులుగా గోదావరి వరద నీరు చేరడంతో ఆ రహ దారిపై రాకపోకలు నిలిచిపోయి వాహనదారులు పలు ఇబ్బందులు పడ్డారు. తిరిగి గోదావరి తగ్గుముఖం పట్టడంతో రాకపోకలు కొనసాగుతున్నాయి.